www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 3 | ఆదివారం | 16 జూన్ 2024



కెనడాతో భారత్ మ్యాచ్ రద్దు 8 లో..



# తెలంగాణలో మహిళలను కోటీశ్వర్లు చేసే సంకల్పం

## కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు పెద్దపీట

### సెర్ప్ వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన సీతక్క

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణలో మహిళలను కోటీశ్వర్లు చేయాలనేదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. గ్రావిరీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రావిరీణభివృద్ధి సంస్థకు సంబంధించిన ఎస్ హెచ్ జీ బ్యాంకు లింకేజీ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసింది. శనివారం జూబ్లీహిల్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఒక మహిళ ఇంట్లో నుంచి బయటికి రావాలంటే ఆంక్షలు విధిస్తారని.. మారుతున్న జీవన ప్రాణాలకు అనుకునంగా మనం కూడా మారాలని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ

మిగతా 2 లో

## తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

### పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

**హైదరాబాద్, ప్రజానావ బ్యూరో:** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలిచ్చింది.

మిగతా 2 లో



## బీజేపీలో విలీనం కానున్న బీఆర్ఎస్

- పురోగతిలో చర్చలు.. త్వరలోనే ప్రక్రియ పూర్తి
- మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

2 లో..

## తుమ్మిడిహెట్టి ప్రతిపాదన పక్కన పడేశారు

- పీసీ ఘోష్ కమిషన్ కు రిటైర్డ్ ఇంజినీర్ల నివేదిక
- కాళేశ్వరంపై విచారణ వేగవంతం చేసిన కమిషన్
- పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనన్న ఘోష్

2 లో..



## చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

### తెలంగాణలో నిరంతర విద్యుత్ కోసం కృషి

- ఈఆర్సీ నిబంధనలు కాదని కమిషన్ వేయడం చట్టవిరుద్ధం
- మా ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటకట్టే ప్రయత్నాలు సరికాదు
- కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన పనిలేదు
- వీలైతే మీరు రాజీనామా చేసి వెళ్లిపోండి
- జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ

**హైదరాబాద్, ప్రజానావ బ్యూరో:** విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు. 'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది మందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడిరది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు

మిగతా 2 లో

## జగన్ లోటస్‌పాండ్ ఇంటిముందు ఆక్రమణలు

- రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేత

7 లో..



## చత్తీస్‌గఢ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

- ఒక భద్రతా సిబ్బంది సహా 8మంది నక్సల్స్ హతం

7 లో..

## ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

లోయలోపడ్డ టెంపో.. 8 మంది మృతి

3 లో..



## 18న వారణాసిలో మోడీ పర్యటన

- కిసాన్ సమ్మాన్ నిధులు అదేరోజు విడుదల
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడి

2 లో..

## చట్టవిరుద్ధ పోడును అంగీకరించం

- అధికారులపై దాడులను క్షమించం
- అధికారులతో సమీక్షించిన మంత్రులు

3 లో..



## విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

- పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం
- సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుపైనా ఆరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

3 లో..



## ఘనంగా బోనాల జాతర నిర్వహణ

ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రులు

3 లో..



## విమానాల్లో దొంగతనాలు అతడి స్పెషల్

- ఒంటరి మహిళలు లక్ష్యంగా ఆభరణాల చోరీ
- ఎట్టకేలకు శంషాబాద్ పోలీసులకు చిక్కిన గజదొంగ

3 లో..

# తెలంగాణలో మహిళలను కోటీశ్వర్లు చేసే సంకల్పం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా రూ.20 వేల కోట్లు వడ్డీలేని రుణాలను ఇస్తున్నామని తెలిపారు. రూ.10 వేల నుంచి రూ.లక్షల్లో లోన్స్ తీసుకునే స్థాయికి మహిళలు చేరుకోవాలన్నారు. పొదుపు అనేది భద్రత, బాధ్యత అని చెప్పారు.సాధారణంగా పేదవాళ్ల ను బ్యాంకర్స్ నమ్మరని.. అలాంటి పేదవాళ్లకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి చెప్పారు. ఫారెస్ట్ ఏరియాలో లాంటి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లోని మహిళలు ఎక్కువ వెనుకబడి ఉంటారన్నారు. స్థానిక ప్రాంతాల్లో ఉండే.. అవసరాలకు అనుగుణంగా వ్యాపారం చేయాలని చెప్పారు మంత్రి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో సోలార్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఎలాన్ చేస్తుందని సీతక్క తెలిపారు. 50 నుంచి 70 రూపాయలకు స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ ధరలు పెంచి రూ.50 కోట్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు.

పేదరిక నిర్మూలన కోసం.. పేదలకు ఏం చేస్తే మేలు జరుగుతదో బ్యాంక ర్స్ ఆలోచించాలని ఆమె సూచించారు. మహి ళలను ముందుకు తీసుకురావాలన్నదే ప్రభు త్వం లక్ష్యమని చెప్పారు. బ్యాంకర్స్, ప్రభుత్వం ఇద్దరు సాయం చేస్తేనే పేదరిక నిర్మూలన జరిగుతుందని మంత్రి సీతక్క అన్నారు.

# తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)

బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి: రాహుల్‌శర్మ, కరీంనగర్: అనురాగ్ జయంతి, పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్యప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్లా: సందీప్‌కుమార్ ర%ఖు%, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు. ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నంద్‌లాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# బీజేపీలో విలీనం కానున్న బీఆర్ఎస్

- పురోగతిలో చర్చలు.. త్వరలోనే ప్రక్రియ పూర్తి
- మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**సూర్యాపేట, ప్రజానావ:** బీజేపీలో బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసేందుకు చర్చలు జరుగు తున్నాయని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరోలనే బిజెపిలో బిఆర్ఎస్ విలీనం కావడం ఖాయమని అన్నారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కేసీఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. సంతోష్‌రావు, వినోద్‌కుమార్, నమస్తే తెలంగాణ ఎండీ దామోదర్, కేటీఆర్ లు కలిసి.. బీఆర్ఎస్ పార్టీని విలీనం చేయడానికి బీజేపీ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. ఎల్ నర్సింహారెడ్డి విచారణ కమిటీని కేసీఆర్ రద్దు చేయడం అనడం విడ్డూరమన్నారు. యాదాద్రి, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లలో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. త్వరలో ఆధారాలతో సహా నిరూపిస్తామని ఆయన చెప్పారు. కేసీఆర్ హయాంలో గొర్రెల స్కామ్‌లో కూడా రూ.700కోట్ల స్కాం జరిగిందన్నారాయన. దీనిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ విచారణ చేపట్టిందని తెలిపారు. ఢిల్లీలో రూ.1100 కోట్ల లిక్కర్ స్కామ్ చేసి.. కవిత జైల్లో ఊచల లెక్కబెడుతోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో ప్రభాకర్ రావుతో సహా అందరూ జైలుకు వెళ్తారని మంత్రి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే ఏడేళ్ల వరకు బెయిలు రాదన్నారు. అందుకే అమెరికా నుంచి ప్రభాకర్ రావును రానివ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు కేసీఆర్.. ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.

# 18న వారణాసిలో మోడీ పర్యటన

**న్యూఢల్లీ, ప్రజానావ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 18న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేయదలనున్నారు. అనంతరం 30,000 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విరీడియా సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ వివరాలను వెల్లడిరచారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సమన్వయంతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కరేంద్రమోదీ జూన్ 10న మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ పీఎం కిసాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తద్వారా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్లకు నేరుగా రూ.6,000 వార్షిక మొత్తంగా జమ అవుతుంది. ఒక్కో ఇన్‌స్టాల్‌కు రూ.2,000 చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా ఈ మొత్తాన్ని జమచేస్తారు. కాగా, 17వ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.20,000 కోట్లు విడుదల చేసే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది రైతులు పాల్గొంటారని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారణాసిలో ప్రధాని 'సింగిల్ క్లిక్'తో బటన్ నొక్కిన వెంటనే 9.26 కోట్ల మంది రైతు లబ్ధిదారులకు ఆ మొత్తం చేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులను చ్కెతన్యవంతులను చేసేందుకు దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన్ కేంద్రాలు, లక్షకు పైగా ప్రైమరీ అగ్నికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలు, కామన్ సర్వీస్ సెంటర్లు పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

# విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు

- రాజకీయ నేతలను కూడా బాధ్యులను చేయాలి
- బీజేపీ నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్, ప్రజానావ:** విద్యుత్ కొనుగోళ్ల విచారణకు అధికారులనే కాకుండా రాజకీయ నాయకులను కూడా పిలవాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్ల పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నర్సింహారెడ్డి కమిటీ తన పరిధిని పెంచాలన్నారు. విద్యుత్ అంశంలో అవినీతి జరిగిందని ఆనాటి అసెంబ్లీలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి , బీజేపీ నుంచి లక్ష్మణ్ మాట్లాడారని గుర్తు చేశారు. విద్యుత్ కొనుగోలు అంశంలో అవినీతి జరిగిందని పూర్తి ఆధారాలతోనే వారు అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారని ఆయన వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం కూడా అధికారులనే పిలిచి విచారణ చేస్తున్నారని, కానీ రాజకీయ నాయకులు కూడా పిలిచి విచారణ చేయాలని ఆయన డిమాండ్? చేశారు. తప్పు చేసిన అధికారులు తమ తప్పులను సమర్థించుకోకుండా ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు చేసిన రాజకీయ నాయకులను పిలిచి వారి దగ్గర ఆధారాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

# చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు


(మొదటిపేజీ తరువాయి)



వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు విరీ మాటలు ఉన్నాయి. విరీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను విరీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. విరీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయ పూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. పరిస్థితులను గమనించే నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విద్యుత్తు అవసరాల దృష్ట్యా విభజన చట్ట ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఎంతమాత్రం సరిపోదు. 2014 నాటి వినియోగాన్ని బట్టి దాదాపు 2,700 మెగావాట్ల కొరత ఉంది.నాటి ఆంధ్రప్రదేశ్ కరెంట్ సరఫరాను ఎగవేయడం వల్ల 1,500 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రాకపోవడం వల్ల 900 మెగావాట్లు కలిపి మరో 2,400 మెగావాట్ల లోటు ఏర్పడిరది. మొత్తమ్మీరీద సుమారు 5,000 మెగావాట్ల కొరతతో తెలంగాణలోని విద్యుత్తు రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడిరది. విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కడానికి శాశ్వత ప్రయోజనాలు కోసం విద్యుత్తు పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచాం. ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7,778 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్తు, తర్వాత సుమారు 20,000 మెగావాట్లపై చిలుకుకు చేరింది. దేశంలోనే నాణ్యమైన నిరంతరాయ కరెంటు అన్ని రంగాలకూ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రంగా మారింది. 2014 నాటికి తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం 1,196 యూనిట్లు ఉండగా, పదళ్లలో అది 2,349 యూనిట్లకు పెరిగింది. ఈ విజయాలు ఆషామాషీగా సాధించలేదు. విద్యుత్తు కొనుగోళ్ల విధానంలో, నూతన విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటులో చట్టాలను, నిబంధనలను పాటించాం. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003ను అనుసరిస్తూ అవసరమైన అన్ని రకాల అనుమతులను పొంది ఎస్ఇఆర్‌సి తీర్పులకు లోబడే చర్యలూ తీసుకున్నాం. దీనిపై అభ్యంతరాలు ఉంటే ఇ.ఆర్.సిలో ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై తీర్పు నచ్చకుంటే అప్పిలేట్ ట్రైబ్యునల్‌కు అప్పీలు చేసుకోవచ్చు. ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి తెలుగుదేశం ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి తెలంగాణ ఇ.ఆర్.సికి అభ్యంతరాలు చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాతే తెలంగాణ విద్యుత్తు సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఇ.ఆర్.సి. ఆమోదముద్ర వేసింది. అప్పుడు అభ్యంతరం ఉండి ఉంటే అప్పిలేట్ ట్రైబ్యునల్ కు లేదా ఇతర కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉంది. కానీ ఆయన ఆనాడు ఎలాంటి అప్పీలుకూ వెళ్లిన దాఖలాలు చేయలేదు. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్తు విజయాలను సాధించిన గత ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ శ్వేతపత్రాలు విడుదల చేశారు. వాటిపై చర్చలు జరిగాయి. రెగ్యులేటరీ సంస్థల తీర్పులపై విచారణ చేయొద్దన్న ఇంగితం లేకండా కమిషన్ ఏర్పాటు చేశారు. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన వ్యక్తి కూడా న్యాయ ప్రాధికార సంస్థల తీర్పులపై ఎంక్వైరీ చేయొద్దని సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి, అనేక విషయాలను పరిగణనలోకి తీసుకో కుండానే పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. వాటిపై నా అభ్యంతరాలను విరీకు తెలియ జేస్తున్నానని కెసిఆర్ తన లేఖలో వివరించారు.

# తుమ్మడిహెట్టి ప్రతిపాదన పక్కన పడేశారు

- పీసీ ఘోష్ కమిషన్ కు రిటైర్డ్ ఇంజినీర్ల నివేదిక
- కాళేశ్వరంపై విచారణ వేగవంతం చేసిన కమిషన్
- పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనన్న ఘోష్



**హైదరాబాద్, ప్రజానావ:** మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలన్నది కేసీఆర్ ప్లానేనని రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ కాళేశ్వరం కమిటీకి రిపోర్ట్ ఇచ్చింది. ఈ నివేదికలో కీలక అంశాలను ప్రస్తావించింది. తుమ్మిడిహెట్టి వద్ద తాము ప్రపోజ్ చేసినా వద్దని పక్కన పడేశారని తెలిపింది. రిపోర్ట్‌ను అప్పటి ఇరిగేషన్ మినిస్టర్, సీఎం కేసీఆర్‌కు అందించినా సంతకం చేయలేదని ఇంజినీర్లు తెలిపారు. ఈ మేరకు అప్పుడు ప్రపోజ్ చేసిన నివేదికను రిట్కెర్డ్ ఇంజినీర్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిటీకి అందజేశారు. అనంతరం పీసీ ఘోష్ విరీడియాతో చిట్ చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం సబ్ కాంట్రాక్టర్లను గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. ఆ సంస్థలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ ఆఫ్? కంపెనీస్ నుంచి తీసుకుంటామని చెప్పారు. ఆయా కంపెనీల ఖాతాలు, బ్యాంక్ స్టేట్మెంట్స్ పరిశీలిస్తే ఎంత మొత్తం చేతులు మారిందనేది తెలుస్తుందని చెప్పారు. అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్లను పిలువాలా.. వద్దా.. అనే అంశంపై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. విచారణకు పిలిస్తే ఎవరైనా రావాల్సిందేనని పీసీ ఘోష్ అన్నారు. రాకుంటే ఏం చేయాలో తమకు తెలుసునని చెప్పారు. ఈ విషయంలో తనకు అధికారాలున్నాయని అన్నారు. అన్ని అఫిడవిట్లను పరిశీలించిన తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ వాళ్లను పిలుస్తామని చెప్పారు. ఏఈఈ, డీఈఈలను విచారించాలా..? వద్దా..? అన్నది తర్వాత ఆలోచిస్తామని చెప్పారు. ప్రస్తుతానికి ఇంజినీర్లతో విచారణ పూర్తయిందన్నారు. వాళ్ల నుంచి అఫిడవిట్లు వచ్చాక ముందుకు వెళ్తామని అన్నారు. మొత్తం 10 నుంచి 15 సబ్ కాంట్రాక్ట్‌లు ఇచ్చారు. వాటి వివరాలను సేకరించే పనిలో కమిషన్ నిమగ్నమైంది.


# త్వరలో వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగుల మార్పులు



**హైదరాబాద్, జూన్ 15:** వైద్య ఆరోగ్య శాఖలో భారీగా మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తుంది. అర్హత లేకపోయినా ఉన్నత అధికారులుగా చలా మణి అవుతూ వైద్య ఆరోగ్యశాఖలో సరైన న్యాయం చేయడం లేదని ఆరోపణలు ఉన్నందున అంతేకాకుండా వేధింపులు లాంటివి పాలపడుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది సీనియార్టీ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని ఐదు ఏళ్ల పైబడిన ఒకే చోట చేసిన ప్రతి ఒక ప్రభుత్వ ఉద్యోగిని బదిలీలు చేయాలని ఆలోచనలతో రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికే రాష్ట్ర స్థాయి అధికారులు అయినటువంటి డిపి లాంటి అధికారుల జాబితా వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి కి చేరినట్టు తెలుస్తుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇన్చార్జిలు ఉండటం వల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు మెడికల్ పరామెడికల్ సిబ్బంది సరైన విధులకు హాజరు కావడంలేదని పేద బడుగు బలహీన గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని నేషనల్ హెల్త్ మిషన్ తోపాటు తదితర పథకాలు రోగులకు సరైన గా అందడం లేవని ఆరోపణలు ఉన్నట్టు తెలుస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని డిప్యూటేషన్ వెళ్లిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను వెలికి తెప్పించడం మళ్ళీ సీనియార్టీ జాబితా ద్వారా పదోన్నతులు ఇవ్వడం లాంటిది ప్రభుత్వం చేస్తున్నట్టు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ సబ్ సెంటర్ నుండి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని బదిలీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది అంతేకాకుండా కార్యాలయాల్లో ఏరులై పారకపోయినా మినిస్ట్రీరియల్ సిబ్బందిని కూడా కదిలించే ఆలోచనలో ఉంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఎల్డీసీలు యూడీసీలు సక్రమంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లకుండా వైద్యుల ఇంటికి వెళ్లి సంతకా లు తీసుకోవడం లాంటివి జరుగుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. వీరిని కూడా కదిలించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.జిల్లాల్లోని డీఎంహెచ్‌వో కార్యాలయాలు మొదలు హైదరా బాద్‌లోని హెచ్‌వోడీల కార్యాలయాల వరకు ఏండ్లకేండ్లుగా తిష్టవేసి విచ్చలవిడి అవినీతికి పాల్పడుతున్నవారి గురించి ప్రత్యేకంగా నివేదికలు తెప్పించుకుంటున్నట్టు సమాచారం. ప్రక్షాళనను ముందుగా బదిలీల ప్రక్రియతో మొదలుపెట్టను న్నారు. ఐదేండ్లకుపైబడి ఒకే చోట పనిచేస్తున్నవారిని కదిలిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే బదిలీల ప్రక్రియ ప్రారంభం కానున్నది. తద్వారా ఏండ్లకేండ్లుగా హైదరాబాద్, ఇతర నగరాల్లో పాతుకుపోయినవారిని కదిలించే అవకాశం ఉన్నదని వైద్యారోగ్య శాఖ వర్గాలు చెప్తున్నాయి.

# కేంద్రంలో ఉన్నది కిచిడీ ప్రభుత్వం

- అది ఎప్పుడైనా కూలిపోవచ్చు
- మరోమారు అక్కసు వెళ్లగక్కిన ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 15:** నరేంద్ర మోదీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం పొరపాటున అధికారంలోకి వచ్చిందని, అది త్వరలోనే కుప్పకూలుతుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరోమారు అన్నారు. శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు మోదీ మైనారిటీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, అది ఏ సమయంలోనైనా కూలిపోవచ్చని అన్నారు. 'కేంద్రంలో బలహీనమైన, కిచడీ ప్రభుత్వం ఉంది. పేకముక్కల్లా ఎప్పుడైనా కుప్పకూలొచ్చు. అయితే ఎప్పుడు అనేదే ప్రశ్న. ఏం జరుగుతుందో చూద్దాం అని ఖర్గే పేర్కొన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కూలిపోవచ్చని మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించడం ఇదే మొదటిసారి కాదు. ఎన్నికల ఫలితాల అనంతరం కూడా సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని 'ఇండియా' కూటమి తీసుకుంటుందని చెప్పారు. ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 240 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, ఏక్‌నాథ్ షిండే వంటి భాగస్వాములతో కలిసి మెజారిటీ మార్క్ (272)ను దాటింది. నరేంద్ర మోదీ రాజకీయ కెరీర్‌లో బీజేపీ సొంతగా ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లు గెలుచుకోకపోవడం ఇదే ప్రథమం. కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండియా' బ్లాక్ 234 సీట్లు గెలుచుకుని లోక్‌సభలో బలమైన విపక్షంగా నిలిచింది.

# 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ

**హైదరాబాద్, ప్రజానావ:** వైద్య ఆరోగ్య శాఖలో వివిధ పోస్టుల భర్తీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే వీటితో పాటుగా193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనుంది ప్రభుత్వం. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు.

# వందేభారత్‌లో ఇక బెర్తులు

- త్వరలోనే అందుబాటులోకి తెస్తాం
- కేంద్రమంత్రి వైష్ణవీ అశ్విన్ వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 15:** ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే వందేభారత్ ఏసీ చైర్‌కార్ రైళ్లు అందుబాటులోకి రాగా.. తాజాగా వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకురానుంది. గత కొంతకాలంగా ఈ పక్రియ కొనసాగుతోంది. తాజాగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లకు సంబంధించి ఓ ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయనుందన్నారు. మరోవైపు వెయిటింగ్ లిస్ట్ సిస్టమ్‌కు పరిష్కారం కోసం రైల్వే శాఖ ప్రయత్నిస్తోందని అన్నారు. రైళ్ల సంఖ్య, బెర్తుల సంఖ్య పెంచడం ద్వారా వెయిటింగ్ లిస్ట్ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. మరో 60 రోజుల్లోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయడానికి సిద్ధంగా ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే ఈ రైళ్ల కోసం రెండు ప్రత్యేక ట్రాక్‌లను సిద్ధం చేశామన్నారు. ఈ రెండు ట్రాక్‌లపై ట్రయల్స్ పూర్తైన తర్వాత ప్రయాణీకులకు వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులో రానున్నట్లు తెలిపారు. ప్రయోగ దశలో నాలుగు స్లీపర్ క్లాస్ కోచ్‌లతో రైలును సిద్ధం చేసినట్లు తెలిపారు.రానున్న ఐదేళ్లలో సుమారు 400 వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు.

# మాజీ ప్రధాని ఇందిర భారత మాత

### కేంద్ర మంత్రి సురేష్ గోపి వ్యాఖ్య

**తిరువనంతపురం, జూన్ 15:** కేంద్ర మంత్రి సురేష్ గోపి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారత మాత అని కితాబిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సీఎం కరుణాకరన్, మార్క్సిస్ట్ సీనియర్ నేత ఈకే నాయనార్ తన రాజకీయ గురువులని అన్నారు. కేరళలో బీజేపీ నుంచి గెలిచిన ఏకైక ఎంపీ సురేష్ గోపి బుధవారం పున్‌కున్నంలోని కరుణాకరన్ స్మారకం మురళీ మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కరుణాకరన్ స్మారకం సందర్శనకు ఎలాంటి రాజకీయాలు జోడించవద్దని మీడియాను కోరారు. తన గురువుకు నివాళి అర్పించేందుకే ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. కాగా, మార్క్సిస్ట్ సీనియర్ నేత ఈకే నాయనార్, ఆయన భార్య శారద టీచర్ మాదిరిగా కరుణాకరన్, ఆయన భార్య కల్యాణికుట్టి అమ్మతో తమ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి తెలిపారు. జూన్ 12న కుటుంబ సభ్యులతో కలిసి కన్నూర్‌లోని నాయనార్ ఇంటికి కూడా ఆయన వెళ్లారు. మరోవైపు ఇందిరా గాంధీని భారత మాతగా తాను భావిస్తానని సురేష్ గోపి చెప్పారు. అలాగే కరుణాకరన్‌ను కేరళ కాంగ్రెస్ తండ్రిగా ఆయన అభివర్ణించారు. కరుణాకరన్ ధైర్యవంతమైన పాలకుడని ప్రశంసించారు. లోక్‌సభ ఎన్నికల్లో త్రిసూర్ నుంచి పోటీ చేసిన సురేష్ గోపీ బీజేపీ అభ్యర్థిగా గెలిచారు. ఆయనపై బరిలో నిలిచిన కరుణాకరన్ కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి కే మురళీధరన్ మూడో స్థానానికి పరిమితమయ్యారు.



# ఘనంగా బోనాల జాతర నిర్వహణ

**ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రులు**

**ఖైరతాబాద్, ప్రజానావ:** జూలైలో జరగబోయే బోనాల జాతరను ఘనంగా జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. జూబ్లీహిల్స్ ఎంసీ హెచ్ఆర్ డిలో బోనాల పండుగ ఏర్పాట్లపై రివ్యూ మీటింగ్ జరిగింది. ఆషాఢ మాసం బోనాలు పండుగ ఘనంగా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలతో మీటింగ్ జరిగింది. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఆషాఢం బోనాల జాతరను విజయవంతం చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు, శాంతి భద్రతలు, దేవాలయాల వద్ద భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో చర్చించారు.

# విమానాల్లో దొంగతనాలు అతడి స్పెషల్

**ఒంటరి మహిళలు లక్ష్యంగా ఆభరణాల చోరీ**

**ఎట్టకేలకు శంషాబాద్ పోలీసులకు చిక్కిన గజదొంగ**

**హైదరాబాద్, ప్రజానావ:** సాధారణంగా దొంగలు.. ఎవరూ లేని ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటారు. ఇళ్లల్లోకి చొరబడి.. నగదు, బంగారం వంటి విలువైన వస్తువులు ఎత్తుకెళ్తారు. కానీ, ఓ దొంగ మాత్రం వినూత్నంగా ఆలోచించాడు. దొంగతనాలు చేసేందుకు విమానాలనే అడ్డగా మార్చుకున్నాడు. విమానాల్లో ప్రయాణిస్తూ దొంగతనాలు చేయడం మొదలెట్టాడు. ఒంటరి మహిళలే టార్గెట్ చేస్తూ.. చాలా ఈజీగా బంగారు ఆభరణాలు కొట్టేస్తున్నాడు. సరదాగా సాగిపోతున్న తన దొంగతనాలకు ఎట్టకేలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు చెక్ పెట్టారు. విమానాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను ఆర్ జీఐ ఎయిర్ పోర్ట్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..అతరి దగ్గర నుంచి సుమారు ఒక కిలో బంగారం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... ఢిల్లీకి చెందిన రాజేష్ సింగ్ కపూర్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి.. దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. 110 రోజుల్లో ఏకంగా 200 సార్లు విమానాల్లో తిరుగుతూ.. దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. కనెక్టివిటీ విమానాల్లో ప్రయాణించి ఒంటరి మహిళలే లక్ష్యంగా ఈ దొంగతలకు పాల్పడుతున్నాడని చెప్పారు. విమానంలోని క్యాబిన్‌లో భద్రపరిచిన ఒంటరి మహిళల బ్యాగుల పక్కనే నిందితుడు తన బ్యాగును పెట్టి.. వారు వాష్ రూమ్ కు వెళ్లిన వెంటనే అక్కడికి వెళ్లి సదరు మహిళల బ్యాగులో ఉండే విలువైన బంగారు ఆభరణాలను అతని బ్యాగులో పెట్టుకోవడం జరుగుతుందని చెప్పారు. తర్వాత విమానం దిగి బంగారు ఆభరణాలను పాన్ బ్రోకర్లకు అమ్మి డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిపారు. ఆర్‌జీ పోలీస్ స్టేషన్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో నిందితుడిపై పది కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అతనికి సహకరిస్తున్న మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. విమానాల్లో ప్రయాణించే మహిళలు తమ వెంట తీసుకువెళ్లే బ్యాగులను జాగ్రత్తగా పెట్టుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

# ప్రజలకు తనకు మధ్య అడ్డుగోడలు ఉండరాదు

- ప్రజల నుంచి వినతుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాటు
- పార్టీ కార్యాలయంలో మీడియాతో సీఎం చంద్రబాబు

**అమరావతి, ప్రజానావ:** తనకు, ప్రజలకు మధ్య ఎలాంటి అడ్డుగోడలు ఉండటానికి వీల్లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వారి సమస్యల వినతుల స్వీకరణకు ప్రత్యేక ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఏ పద్ధతుల్లో ఏర్పాటు చేయాలో అభిప్రాయాలు తీసుకుని ఉత్తమ విధానం అమలు చేస్తామని అన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు వచ్చారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఏపీ సచివాలయంలోనే వినతులు స్వీకరిస్తే ఎలా ఉంటుందనే విషయంపై ఆలోచిస్తున్నామని తెలిపారు. ప్రజా వినతులు స్వీకరణకు వీలైనంత ఎక్కువ సమయం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. వాటి పరిష్కారానికి నిర్దిష్ట సమయం ఉండేలా చర్యలు తీసుకుంటానని మాటిచ్చారు. సచివాలయానికి రాకపోకల కోసం రవాణా, ఇతరత్రా వెసులుబాటులన్నీ అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. ప్రజావేదిక ఉండి ఉంటే వినతుల స్వీకరణకు అనువుగా ఉండేది, కానీ జగన్ ప్రజా వేదికను కూల్చి వేశారని గుర్తుచేశారు. ప్రజావేదికను విధ్వంస పాలనకు ప్రతీకగా అలానే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆ శిథిలాలను తొలగించమని అన్నారు. త్వర లోనే క్షేత్ర స్థాయి పర్యటనలు ప్రారంభిస్తామని వివరించారు. పోలవరంతోనే తన క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభమవుతాయని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేది త్వరలోనే నిర్ణయిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

# చట్టవిరుద్ధ పోడును అంగీకరించం

- అధికారులపై దాడులను క్షమించం
- అధికారులతో సమీక్షించిన మంత్రులు



**హైదరాబాద్, ప్రజానావ:** వ్యవసాయం పేరుతో పోడు చట్టాలకు విరుద్ధంగా పోడు భూములను సాగుచేసే వారిపై కఠిన చర్యలు తప్పవని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలుగకుండా, అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు పోడు భూముల రక్షణకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. అదే సమయంలో పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నిత పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, ఆపై క్రమశిక్షణ చర్యలకు గురికావద్దని హెచ్చరిక చేశారు. శనివారం సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, అడిషనల్ సెక్రెటరీ ప్రశాంతి, డిప్యూటీ సెక్రెటరీ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోడు రైతుల హక్కులను కాపాడటంలోనూ, అదే సమయంలో అటవీశాఖ భూములను కాపాడే అధికారుల కు రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఏళ్లుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరు తో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లపై గిరిజనులు చేసిన దాడిని ఆమె ప్రస్తావించారు. ప్రజల ప్రయోజనాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో.. రాష్ట్ర అటవీ సంపద, సహజ వనరుల పరిర క్షణకు అంతే ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.



# విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

- పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం
- సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటుపైనా ఆరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ప్రజానావ :** విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలని, పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం రాబట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖ, ఇతర శాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించాలో, ఆ లక్ష్యాలు నేరవేర్చేవిధంగా ఉపయోగంలోకి తీసుకువ్చి, రైతులకు ప్రయో జనం చేకూర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తిక్షేత్రాలలో విత్తనోత్పత్తి, ప్రభుత్వ నర్సరీలలో పూలు,పండ్ల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలను, మొక్కలను సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెటింగ్, గిడ్డంగు ల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షిస్తూ, గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పె అవకాశాలపై సంస్థల వారిగా ప్రగతిని ఆరాతీశారు. పహడిషరీఫ్ లో వక్ఫ్ భూములలో ఏర్పాటుచేసిన తాత్కలిక షెడ్లలో సబ్ మార్కెట్ ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ సంచాలకులను ఆదేశించారు. తుమ్మల నాగేశ్వరరావు శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్ మరియు సంబంధిత కార్పోరేషన్ ల రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత మంత్రికి వివరాలు అందించారు. 61.15 కోట్లు విలువ గల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు అందచేసామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలియజేసారు. అదేవిధంగా గతేడాది 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకెట్లు కొనుగోలు చేశారని తెలియజేశారు. గతంలోనే ఆదేశించిన విధంగా ప్రతి విత్తన కంపెనీ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన హామీమేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేసారా, లేదా, ఆ ప్యాకేట్లు అన్ని రైతులకు చేరాయా లేదా కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, జూన్, జులై నెలల అవసరాలమేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డిఎపి, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలుపగా, కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతు రాష్ట్రానికి అవసరమేర ఎరువులు రెండు నెలల ముందుగానే తెప్పించేవిధంగా ప్రణాళిక సిద్దం చేసుకోవాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పంటల నమోదు పక్రియ పారదర్శకంగా ఎటువంటి లోపాలకు తావులేకుండా జరగాలని ఆదేశించారు. ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పాంల కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నిర్దేశిత లక్ష్యాల మేర ఫలితాలు చూపని కంపెనీలకు నోటీసులు ఇచ్చామని తెలియజేసారు. అటువంటి కంపెనీలపై వెంటనే చట్టప్రకారం తగుచర్యలు తీసుకోవల్సిందిగా మంత్రి సూచించారు. అదేవిధంగా డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్ సౌకర్యం కేవలం ఆయిల్ పాం పంటకే కాకుండా ఇతర పంటలకు వర్తింపచేసేవిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని, దానికనుగుణంగా ప్రణాళికలు చేసుకోవల్సిందిగా సూచించారు. సమీక్షా సమావేశంలో అగ్రికల్చర్ కార్యదర్శి రఘునందన్ రావు, సత్యశారద , ఆగ్రో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరాములు వేర్‌హౌస్ మేనేజింగ్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



# భట్టికి సీఎం రేవంత్ బర్త్‌డే శుభాకాంక్షలు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అటు ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో 50 కిలోల కేకును డిప్యూటీ సీఎం కట్ చేశారు. పార్టీ శ్రేణులు అభిమానుల రాకతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. అంతకుముందు ప్రజా భవన్ లోని పోచమ్మ దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి భట్టి విక్రమార్క పూజలు చేశారు. పలువురు మంత్రులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లోయలోపడ్డ టెంపో.. 8మంది మృతి**

**నైనిటాల్, ప్రజానావ:** ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రప్రయోగ్‌లోని బ్రదీనాథ్ హైవే సమీపంలో అదుపుతప్పి టెంపో వాహనం లోతైన లోయలో పడింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందారు. మరికొందరికి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాద సమయంలో టెంపోలో 17 మంది ప్రయాణిస్తున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. లోయలో నుంచి ఇద్దరిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడ్డ వీరిని హాస్పిటల్ కు తరలించారు. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్స సింగ్ ధామి స్పందించారు. ఔఆఖీఈ, పోలీసులు సహాయక చర్యలు చేస్తున్నారని ట్వీట్ చేశారు. ప్రమాదంపై విచారణ చేయాలని జిల్లా మేజిస్ట్రేట్ ను ఆదేశించారు.

# అటవీ దొంగలు ఎంతటి వారైనా ఉపేక్షించం

- అడవులను, పర్యావారణాన్ని కాపాడుతాం
- ఎర్రచందనం దొంగలను అరికడతాం
- ఎంతటి వారైనా కటకటాల్లోకి తోసేస్తాం
- ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి
- మీడియాతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి, ప్రజానావ :** ఎర్రచందనం, అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. అడవుల వినాశనానికి పాల్పడినా, ప్రయత్నించినా ఎంతటి వారైనా సరే కటకటాల వెనక్కు వెళ్లాల్సిందేనని మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం కలిగిందని అన్నారు. ప్రజల సమస్యలు స్వయంగా చూశానని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగు నీరు అందించడంపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తాను నిర్వర్తించబోయే శాఖలు తన మనసుకు, జనసేన మూల సిద్ధాంతాలకు చాలా దగ్గరగా ఉన్నాయని తెలిపారు. శాఖలన్నీ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేవి, ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు చేర్చేవిగా తాను భావిస్తున్నానని అన్నారు. శనివారం సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 2014 నుంచి తాను రాష్ట్ర వ్యాప్తంగా చేసిన పర్యటనల సందర్భంగా అనేక కష్టాలు కన్నీళ్లు చూశానని చెప్పారు. ఆడపడుచులు గుక్కెడు నీళ్ల కోసం పడుతున్న అవస్థలు తనకు ఆవేదన కలిగించాయన్నారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్లలెలకు రక్షిత తాగునీరు అందించి ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం’ అనేది జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటి అని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరగాలని.. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా అందాలని కోరుకున్నారు. ఆధునిక సాంకేతికత మేళవించిన సురక్షితమైన పారిశ్రామిక అభివృద్ధి ఈ సమాజానికి అవసరమని చెప్పుకొచ్చారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్ ప్రమాదాన్ని మనం ఏనాడూ మరచిపోలేమని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను హరించివేయకుండా పరిశ్రమలు ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకునేలా పరిశ్రమలు ముందుకు వెళ్లడానికి చేయూతనిస్తామన్నారు. భూతాపాన్ని తగ్గించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలకు బాసటగా నిలుస్తామని వివరించారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామని చెప్పారు. వృక్షో రక్షతి రక్షితః అనే సూక్తి తన మదిలో ఎప్పుడూ మార్మోగు తుంటుందన్నారు. అడవుల విధ్వంసమే కరువు కాటకాలకు హేతువు. అలాంటి అడవులను కంటికి రెప్పలా కాపాడతామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మంత్రివర్గంలో తనకు కేటాయించిన శాఖలు జనసేన మూల సిద్ధాంతాలకు, తన మనసుకు దగ్గరగా ఉన్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కీలక శాఖలు కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. తనకు కేటాయించిన శాఖలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. అటవీ సంపదను కాపాడి, పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్‌కు ప్రజా ప్రయోజన శాఖల బాధ్యతలు అప్పగించడం పట్ల పవన్ సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కృషి చేస్తామన్నారు. సినీ రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు. సినీ పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతోపాటు ఆ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# ఎరువుల, విత్తనాల కొరత రావద్దు

**అధికారులకు మంత్రి అచ్చన్న సూచన**

**అమరావతి, ప్రజానావ:** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చీ రాగానే పాలనపై దృష్టి సారించింది. అస్తవ్యస్తంగా ఉన్న ఏపీని గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఏపీలో మంత్రులకు శాఖలు కేటాయించడంతో వారంతా పనిలో నిమగ్నమయ్యారు. తమ శాఖలకు సంబంధించిన అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ ముఖ్య అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది సైతం పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ సమీపించిన తరుణంలో రైతులకు విత్తనాలు, ఎరువులు కొరత రాకుండా చూడాలంటూ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పంటలకు నాణ్యమైన పురుగులు మందులు అందేలా చూడాలని ఆదేశించారు. ఈ నెల 18 న రైతన్నలకు అందించబోయే పీఎం కిసాన్ యోజన తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులతో అచ్చెన్నాయుడు చర్చించారు. ప్రతీ అధికారి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.



## మోదీ - మెలోనీ సెల్ఫీ ఫొటో వైరల్..!

**ఢిల్లీ, :** ప్రధాని మోదీతో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ సెల్ఫీ తీసుకున్నారు. జీ7 సమ్మిట్ సందర్భంగా ప్రధానులిద్దరూ సెల్ఫీ దిగారు. దీనికి సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది. మూడవ సారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన మోదీ తొలిసారి విదేశీ టూర్‌కు వెళ్లారు. మెలోనీ ఆహ్వానం మేరకు ఆయన ఇటలీ వెళ్లారు. ఇద్దరూ ద్వైపాక్షిక రక్షణ, భద్రతా సహకారంపై చర్చించారు.

# ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్



**హైదరాబాద్, ప్రజానావ:** గత బీఆర్ఎస్ సర్కార్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూసమస్యలు ఎదుర్కొన్నాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రంలో ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత తాను ఖమ్మం జిల్లాలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందని పొంగులేటి తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి త్వరలో ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి, భూ వ్యవహారాలకు సంబంధించిన చట్టాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఇప్పటికే తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి ధరణి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. మంత్రి పొంగులేటితో పాటు సభ్యులు ఎం. కోదండ రెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో హడావుడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్ తీసుకుని వచ్చిందన్నారు. ఈ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు.తమ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణిని ప్రక్షాళన చేస్తామన్నారు. అందుకు తగిన చర్చలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేసేందుకు నిపుణులైన ఐదుగురు సభ్యులతో కమిటీ వేశామన్నారు. ఈ కమిటీ ఇచ్చిన సిఫారసులపై సమావేశంలో చర్చించారు. కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి ఇచ్చే ముందు అన్ని జిల్లాలకు చెందిన కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ రాష్ట్రంలో పర్యటించి భూసంబంధిత నిపుణులు, అధికారులతో చర్చిస్తుంది. అలాగే 18 రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న ఆర్‌వోఆర్ యాక్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ ట్రైబ్యునల్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే భూమికి సంబంధించిన ముఖ్యమైన అన్ని చట్టాలను కలపి ఒకే చట్టం కిందకు తీసుకురావాలని కమిటీ సూచించినట్లు చెప్పారు. ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతోపాటు సామాన్యులకు అందుబాటులో ఉండేలా, అందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా మార్పులు చేపట్టబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పార్ట్-బిలో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ధరణి పోర్టల్ సమస్యలపై రేవంత్ రెడ్డి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో సమస్యలు ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం.. వాటి పరిష్కారంపై దృష్టి సారించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2.43 లక్షలు భూసమస్యలు పెండింగులో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంది. కొన్ని సమస్యలు స్థానికంగానే పరిష్కారం అయ్యాయి. మరికొన్ని సమస్యలు మాత్రం జిల్లా కలెక్టర్ల స్థాయిలో, సీసీఎల్ఏ స్థాయిలో పరిష్కారం కావాల్సినవి ఉన్నాయి. ఇంతలో పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ధరణి సమస్యల పరిష్కారానికి అడ్డంకి ఏర్పడింది. ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో ధరణి పోర్టల్‌లోని పెండింగ్ భూముల అర్జీలను పరిష్కరించేందుకు అధికారులు కసరత్తు మొదలు పెట్టారు.

### రాజన్న సిరిసిల్ల జిల్లా

# కలెక్టర్‌గా సందీప్ కుమార్

**సిరిసిల్ల, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝాను నియమిస్తూ శనివారం తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సందీప్ కుమార్ ట్రాన్స్‌కోలో జాయింట్ విధులు నిర్వర్తించారు. గతంలో కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా కూడా పనిచేశారు. ఇదిలాఉంటే ఇంతకుముందు సిరిసిల్ల కలెక్టర్‌గా విధులు నిర్వహించిన అనురాగ్ జయంతి కరీంనగర్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.



# పోలీస్ అకాడమిలో అరుదైన దృశ్యం

### ఐఏఎస్‌గా వచ్చిన కూతురికి తండ్రి సెల్యూట్



**హైదరాబాద్, ప్రజానావ:** ఐఏఎస్ అధికారిణిగా పోలీస్ అకాడమీకి వచ్చిన కుమార్తెకు ఆ పోలీస్ అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఐపీఎస్ తండ్రి సెల్యూట్ చేశాడు. హైదరాబాద్ చిల్కూరు ఏరియాలోగల 'రాజ్‌బహదూర్ వేంకట రంగారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శనివారం మధ్యాహ్నం ఈ అత్యంత అరుదైన ఘటన జరిగింది. శనివారం ఏడుగురు ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసం అకాడమీకి వచ్చారు. వారికి పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్‌కు బదులుగా.. జాయింట్ డైరెక్టర్ డీ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వేంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం అకాడమీ మరో డిప్యూటీ డైరెక్టర్ సీ నర్మద ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులకు బ్రీఫ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌లో ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు తమ ట్రెయినింగ్ అనుభవాలను పంచుకున్నారు. ఆ తర్వాత ట్రెయినీ ఐఏఎస్‌లు పోలీస్ అకాడమీ క్యాంపస్ అంతటా కలియ తిరిగారు. ఈ సందర్భంగా అకాడమీలోని అధికా రులు.. పోలీస్ ట్రెయినింగ్‌కు సంబంధించిన పలు అంశా లను క్షుణ్ణంగా వివరించారు. అయితే పోలీస్ అకాడమీకి ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసం వచ్చిన ఏడుగురు 2023 బ్యాచ్ ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారుల్లో ఉమాభారతి ఒక రు. ఆ ఏడుగురు ఐఏఎస్ అధికారులకు సెల్యూట్ చేసి స్వాగతం పలికిన వారిలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ వేం కటేశ్వర్లు ఉన్నారు. ఆయన ప్రొబేషనరీ ఐఏఎస్ అధి కారిణి ఉమా భారతికి కన్నతండ్రి. ఐఏఎస్ అధికారిణిగా వచ్చిన బిడ్డకు ఐపీఎస్ తండ్రి సెల్యూట్ చేసిన ఈ ఘటన అకాడమీలో ఓ ప్రత్యేకతగా నిలిచింది. ప్రస్తుతం ఉమాభారతి వికారాబాద్ జిల్లాలో ట్రెయినీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌కు చుక్కలు చూపించిన మహిళ

**వరంగల్, ప్రజానావ:** ఆర్టీసీ బస్సును ఎక్కే వరకు ఆపకుండా వెళ్లిపోవడంపై ఓ మహిళా ప్రయాణికురాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో ద్వారా వెంబడించి మరీ బస్సుకు అడ్డంగా ఆటోను ఆపి ఆందోళనకు దిగారు. ఈ ఘటన వరంగల్ నగరంలో చోటుచేసుకుంది. నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన చాగంటి మంజుల తన ముగ్గురు పిల్లలతో కలసి జగిత్యాల జిల్లా కొండగట్టులో ఉంటున్నారు. పిల్లలతో కలిసి వరంగల్ వచ్చారు. వరంగల్ బస్టాండ్ నుంచి నెక్కొండ వెళ్ళడానికి తన ముగ్గురు పిల్లలతో కలిసి వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో నెక్కొండ- మహబూబాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు వచ్చింది. ఆ బస్సులో తన ఇద్దరు కూతుళ్లను సామగ్రితో సహా ఎక్కించారు. దివ్యాంగుడైన తన కుమారుడిని లోపలికి ఎక్కించడానికి బస్సు కండక్టర్ నిరాకరించాడు. అప్పటికే బస్సు నిండిపోయి.. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి రావడంతో దివ్యాంగుడైన తన కుమారుడిని ఎక్కించడానికి 'బస్సులో ఖాళీ లేదు.. మరో బస్సులో రావాలని' కండక్టర్ సూచించారు. అప్పటికే తన ఇద్దరు కుమార్తెలు బస్సులో ఉన్నారన్న విషయం తెలియని డ్రైవర్.. కండక్టర్ సూచన మేరకు ముందుకు పోనిచ్చారు. దీంతో ఆగ్రహానికి గురైన మహిళా ప్రయాణికురాలు కొంతదూరం బస్సు వెనకాల పరుగెత్తారు. చివరకు ఓ ఆటో తీసుకొని వెళ్లి శివనగర్ అండర్ బ్రిడ్జి వద్ద బస్సును అడ్డగించారు. నడి రోడ్డుపై శివమెత్తిన మహిళ తన ప్రతాపం చూపించారు. బస్సు ఎందుకు ఆపలేదని బస్సుకు అడ్డంగా పడుకొని నిరసన తెలిపారు. తన ఇద్దరు పిల్లలు బస్సులో ఉండగా, దివ్యాంగుడైన కుమారుడిని ఎక్కించుకో కుండా ఎలా వెళతారని బస్సు డ్రైవర్, కండక్టర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు అరగంటకుపైగా బస్సు ముందుకు కదలకుండా అడ్డుకోవడంతో.. ప్రయాణికులు వచ్చి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మీ కుమారుడిని ఆటోలో నుంచి తీసుకొచ్చి బస్సు ఎక్కిస్తే కలిసి వెళ్దామని చెప్పినా.. అందుకు ఆమె అంగీకరించలేదు. ఆటో ఛార్జీలు ఎవరిస్తారని ప్రశ్నించి పట్ట పగలే చుక్కలు చూపించింది. బస్సును తిరిగి బస్టాండ్‌కు తీసుకెళ్లి.. తన కుమారుడిని ఎక్కించుకొని రావాలని పట్టుబ ట్టింది. ఈలోగా ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొ ని మహిళా ప్రయాణికురాలిని పక్కకు తీసుకెళ్లి శాంతింపజేశారు.

### భర్త, ప్రియురాలిని

## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య

**హైదరాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ అంబర్ పెట్ డిడి కాలనీలో మారో వివాహేతర సంబంధం రచ్చకెక్కింది. ప్రియురాలితో భర్త ఎంజాయ్ చేస్తుంటే భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. ముషీరాబాద్ ఎస్ఆర్ టి కాలనీకి చెందిన ప్రవీణ్ తన ప్రియురాలితో ఉల్లాసంగా గడుపుతుండగా అతడిని భార్య మెర్సీ ఆమె పిల్లలు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. తన భర్తతో ఎలా ఉంటావు అనిప్రవీణ్ ను ఆయన ప్రియురాలిని నిలదీసింది. ప్రియురాలిని అడ్డుకొని బార్య మెర్సీ కొడుకుని భర్త ప్రవీణ్ తీవ్రంగా కొట్టారు. సోషల్ మీడియాలో గొడవ వీడియో వైరల్ గా మారింది. కొన్ని నెలలుగా ప్రవీణ్ ప్రియురాలు తో అంబర్పేట్ లోని డిడి కాలనీలో సహజీవనం చేస్తున్నారు. యువతితో తన భర్త ప్రవీణ్ అక్రమ సంబంధం పెట్టుకున్నాడని భార్య అవేదన వ్యక్తం చేసింది.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్



**కమాన్‌పూర్, ప్రజానావ:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 3 జీఎం సుధాకర్ రావు తెలిపారు. 45 సంవత్సరాల వయస్సు పైబడిన సింగరేణి మహిళా ఉద్యోగులు, అర్హత గల ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యుల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ వారిచే ఈనెల 27 వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రామగుండం ఏరియా (గోదావరి ఖని) హాస్పిటల్ లో బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించబడునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కె.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్క్రీనింగ్ క్యాంపులో పరీక్షలు చేయించదలుచుకున్న మహిళలు ఈనెల 24 , 25 తేదీలలో సింగరేణి సంస్థ వారి రామగుండం ఏరియా ఆసుపత్రిలో పేర్లు నమోదు చేయించుకోవాలని అన్నారు. నమోదు చేయబడిన వంద మంది మహిళలకు మాత్రమే ఈ స్క్రీనింగ్ క్యాంప్ లో పరీక్షలు చేయబడునని, కావున ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



# పటాన్‌చెరులో దారుణం

### కొడుకుని ఉరి వేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరించిన తల్లి

**పటాన్‌చెరు, ప్రజానావ:** పటాన్‌చెరులో దారుణం చోటుచేసుకుంది. వివాహేతర సంబంధం మోజులో పడి కన్న కొడుకునే ఉరేసి చంపింది ఓ తల్లి. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఈ నెల 11 న ముత్తంగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో గుర్తు తెలియని బాలుని శవం ఆచూకీతో పాటు ఆ కేసుకు సంబంధించిన మిస్టరీని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. పాత రామచంద్రాపురంలో నివాసం ఉంటున్న కర్రె స్వాతి తన మొదటి భర్త కుమార్ కుమారుడు విష్ణువర్ధన్ (10). మొదటి భర్త కుమార్ చనిపోవడంతో దొంతు అనిల్‌ను రెండో వివాహం చేసుకుంది. అంతకుముందున్న పదేళ్ల కొడుకు విష్ణువర్ధన్‌తో కలిసి రెండో భర్త వద్దే ఉంటోంది. తన శారీరక సుఖానికి కొడుకు విష్ణు అడ్డుగా ఉన్నాడని ఈ నెల 10న గొంతు నులిమి చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరించి రెండో భర్త అనిల్‌తో కలిసి అర్ధరాత్రి స్కూటీపై వచ్చి ముత్తంగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పక్కన కర్దనూర్ వెళ్లే దారిలో పడేశారు. ఈ నెల 11 న ఉదయం గుర్తు తెలియని బాలుడి మృతదేహం లభించింది. పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి, క్రైమ్ సీఐ రాజు తమదైన శైలిలో విచారణ చేపట్టగా అసలు నిజాలు బయట పడ్డాయి. ఈ నెల 14 న స్వాతి, అనిల్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు జుడిషియల్ రిమాండ్‌కు పంపించారు.

## ఫోక్సో కేసులో సిఐడి ఎదుట 17న హాజరు

### మాజీ సిఎం యెడ్యూరప్ప వెల్లడి

**బెంగళూరు, జూన్ 15 :** తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి జూన్ 17న దర్యాప్తు కోసం సిఐడి ఎదుట హాజరవుతానని బిజెపి సీనియర్ నాయకుడు, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్ప శనివారం తెలిపారు. శనివారం బెంగళూరు చేరుకున్న ఎడియూరప్ప విలేకరులతో మాట్లాడుతూ తనకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న వారికి ప్రజలు గుణ-పాఠం నేర్పుతారని అన్నారు. పోక్సో కేసులో ఎడియూరప్ప అరెస్టును నిలుపుదల చేస్తూ కర్నాటక హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. అయితే జూన్ 17న దర్యాప్తు నిమిత్తం సిఐడి ఎదుట హాజరు కావాలని ఎడియూరప్పను హైకోర్టు ఆదేశించింది. ముందుగా నిర్ణయించిన కార్యక్రమం కోసం నేను ఢిల్లీకి వెళ్లాను. జూన్ 17న దర్యాప్తు కోసం హాజరవుతానని ముందుగానే లిఖితపూర్వకంగా సమాచారం అందచేశాను. సిఐడి నన్ను అరె-స్టు చేయకుండా హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. సోమవారం సిఐడి ఎదుట హాజరవుతాను. గందరగోళం సృష్టించడానికి కొందరు అనవసరంగా ప్రయత్నించారు. ఎవరినీ నిందించదలచుకోలేదు. అందరికీ వస్తావం ఏమిటో తెలుసు అని ఎడియూరప్ప తెలిపారు. నాకు వ్యతిరేకంగా కుట్రలకు పాల్పడేవారికి ప్రజలు గుణపాఠం చెబుతారు అని కూడా ఆయన హెచ్చరించారు. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్(పోక్సో) చట్టం కింద ఈ ఏడాది మార్చి 14న ఎడియూరప్పపై కేసు నమోదైంది. ఈ నెల 12న (బుధవారం) తమ ఎదుట హాజరుకవాలని సమన్లు జారీచేసినప్పటికీ ఎడియూరప్ప గైర్హాజరు కావడంతో ఆయనపై అరెస్టు వారెంట్ జారీచేయాలని కోరుతూ సిఐడికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఫస్ట్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గురువారం కోర్టు ఎడియూరప్పపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీచేసింది. తన 17 ఏళ్ల మైనర్ కుమార్తెపై ఈ ఏడాది ఫిబ్రవరి 2న బెంగళూరులోని డాలర్ల కాలనీ నివాసంలో ఎడియూరప్ప లైంగిక దాడి జరిపినట్లు ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో కేసును నమోదు చేయగా కర్నాటక డిజిపి ఆదేశం మేరకు ఈ కేసును సిఐబికి బదిలీ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖడించిన ఎడియూరప్ప ఈ కేసును తాను న్యాయపరంగా ఎదుర్కొంటానని తెలిపారు. ముందస్తు జామీనుతోపాటు ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఎడియూరప్పపై ఆరోపణలు చేసిన ఆ 53 సంవత్సరాల మహిళ గత నెలలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. కాగా..మార్చి 14న కేసు నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఈ కేసులో ఎటువంటి పురోగతి లేదని ఆరోపిస్తూ బాధితురాలి సోదరుడు గత ఆరం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎడియూరప్పను అరెస్టు చేసి ప్రశ్నించడానికి పోలీసులకు ఆదేశాలు జారీచేయాలని ఆయన కోర్టును కోరారు.



# ప్రియుని మోజులో పడి భర్తను కాటికి పంపిన భార్య..

## టీచర్ గజేందర్ హత్య కేసులో వీడిన మిస్టరీ

**ఆదిలాబాద్, ప్రజానావ:** వివాహేతర సంబంధానికి తన భర్త అడ్డువస్తున్నాడని మనువాడిన భర్తను కిరాయి హంతకులతో కిరాతకంగా హతమార్చిన కేసు మిస్టరీ ఇది. వివరాల్లోకి వెళితే అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం మేడిగూడలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జాదవ్ గజేంద ర్ (32) ను ఈనెల 12న నార్నూర్ మండలం అర్జుని వద్ద దారిలో కాపు కాచి బండరాళ్లతో కొట్టి హతమార్చారు. టీచర్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని నార్నూరులో మహిళలు, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేయగా ఉట్నూర్ డిఎస్పి నాగేందర్ ఆధ్వర్యంలో దర్యాప్తు సాగించారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి గజేందర్ భార్య విజయలక్ష్మి గా తేలింది. వివాహేతర సంబంధం పెట్టుకున్న ప్రియుడు మహేష్ తో భర్త హత్యకు కుట్ర పన్ని బేల మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న సుశీల్, ఉరువేత కృష్ణ తో సుపారి ఒప్పందం కుడుచుకున్నారు. గజేంద్ర టీచర్ను హతమారిస్తే ఆరు లక్షలు ఇస్తానని ప్రియుడు మహేష్ డీల్ చేయడంతో పథకం ప్రకారం టీచర్ గజేందర్‌ను హతమార్చారు.



శనివారం మధ్యాహ్నం డి.ఎస్.పి నాగేందర్, సీఐ రహీం నిందితులను మీడియా ముందు హాజరు పరిచి కేసు వివరాలను వెల్లడించారు. మృతుడు గజేందర్ భార్య విజయలక్ష్మి, ఆమె ప్రియుడు మహేష్, సుపారి తీసుకొని హతమార్చిన నిందితులు సుశీల్, పూర్వేత కృష్ణలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్పీ వివరించారు.

---

# కన్నీళ్లను చెమటగా మార్చగల ధన్యజీవి నాన్న!

## జూన్ 16 'ప్రపంచ పితృ దినోత్సవం' సందర్భంగా..



**కుటుంబ వృక్షానికి కనిపించే కాండం అమ్మ అయితే కనిపించని తల్లి వేరు నాన్న. కుటుంబాభివృద్ధి యంత్రానికి ఇం'ధనం' నాన్న. సంతానాభివృద్ధికి మార్గదర్శే కాదు విలక్షణ కథానాయకుడు కూడా నాన్నే. కుటుంబ గౌరవ జ్యోతి ప్రజ్వలకర్త నాన్న. పుస్తకజ్ఞానం లేకపోయినా లోకరీతిని చదివిన మేధావి నాన్న. తన భుజాలు వంశ భారాన్ని మోసే వాహనాలు. కుటుంబ దేహానికి నాన్నే వెన్నెముక. అమ్మతో కలిసి అమృతాన్ని వితరణ చేసే పితృదేవులు నాన్న. నాన్న ఓ ఆత్మీయ నేస్తం, అవసరాల్ని తీర్చే హస్తం. దారితప్పిన పిల్లల్ని సన్మార్గంలో పెట్టి, వారి మనసులో ప్రతినాయకుడైయ్యేది నాన్నే.**

### కుటుంబ రక్షణ కవచం

తన జీవితం కుటుంబానికే రక్షణ కవచం. తండ్రి త్యాగం అనన్య సామాన్యం. పిల్లల కంటికి రెప్ప పిత. బోధనలో గురువు, సాధనలో అనంత శక్తిమంతుడు. నాన్న చెమటే ఇంటి దీపపు చమురు. తడబడినపుడు తనో ఊతకర్ర, బెదిరినపుడు తనో కొండంత ధైర్యం. సన్మార్గ సందేశమే ఆయన అభిమతం. తండ్రి మనసు దూదంత మెత్తన, పాల నురగంత తెల్లన, వెన్నెలంత చల్లన. కుటుంబ లతకు పందిరి నాన్న. ఎదిగే సంతాన మ్మొక్కలకు తనో ట్రీగార్డు. నాన్న శ్వాస కుటుంబ సంక్షేమం. కుటుంబ కాయానికి ప్రాణవాయువు, గాయానికి లేపనం నాన్న. తను కరుగుతూ వెలుగులు చిమ్మే కొవ్వొత్తి నాన్న. నాన్న బతుకు కష్టాలమయం, కుటుంబహితం. ప్రేమల ఊట బాయి, అనురాగాల అక్షయపాత్ర నాన్న. తనువు అలిసి సొలిసినా కుటుంబ నవ్వులతో శక్తిని పుంజుకొని బేషరతుగా సర్వస్వం దారబోసే నాన్న జీవితం మహోన్నత ఆదర్శ దీపస్తంభం. పిల్లల పెంపకంలో తనో పరిపాలనాదక్షుడు, అవసరమైతే ఆయనే చండశాసనుడు.

### త్యాగానికి నిలువెత్తు సాక్షం:

అమ్మ జన్మనిస్తే, నాన్న జీవితపరమార్థాన్ని ప్రసాదిస్తాడు. అమ్మ తొలి అడుగు వేయిస్తే, నాన్న ప్రగతి పథం చూపుతాడు. అమ్మ తొలి పలుకు నేర్పితే, నాన్న జీవిత పాఠాల సుభాషితాలు నూరి పోస్తాడు. నాన్న లేనిదే సంతానం లేదు. కుటుంబ పోషణకే తన జీవితం అంకితం. అమ్మనాన్నల అన్యోన్యతే పిల్లల సుఖసంతోషాల కోవెల. ఆది గురువు అమ్మ అయితే లోకజ్ఞాన బోధకుడు నాన్న. మన జీవితాల్లో నాన్న స్థానం భర్తీ చేయలేని అద్వితీయ, నిరుపమాన పాత్ర. కొడుకులకు తనో దారి దీపం. కూతురుకు నాన్నంటేనే పంచప్రాణం. నాన్న లేని ఇల్లు గాఢాంధకారం. చీకట్లను పారద్రోలే రవి కిరణమే నాన్న. కుటుంబ పుస్తకంలో నాన్నే భావాక్షరం. జీవితాక్షరాలకు నాన్నేగా అర్థాలు బోధపరిచే జ్ఞానం. నాన్న పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. తండ్రి త్యాగానికి తత్సమానం లేదు. తండ్రి మది సమస్యల సుడిగుండం. తండ్రి కంటికి కునుకు కరువు. తండ్రి తపన హిమవత్పర్వతం. పురుషుడి జన్మకు సంపూర్ణార్థం నాన్న అవడమే. పిల్లల రెక్కలకు ఎగరడం నేర్పే నైపుణ్య జీవి నాన్న. నవ్వుల పరదాల వెనక బాధలను కప్పేసి, కన్నీళ్లను చెమటగా మార్చి తనవారిని గుండెల్లో పెట్టుకొని సాదుకునే నాన్న హృదయం ఎవరెస్టంత ఉన్నతం, సాగరమంత వైశాల్యం. త్యాగానికి నిలువెత్తు సాక్ష్యం తండ్రి.

### కన్నీళ్లను దిగమింగి చెమటగా మార్చగల ధన్యజీవి

నాన్న ప్రాధాన్యతను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏటా జూన్ 3వ ఆదివారం, అనగా 16 జూన్ 2024న 'ప్రపంచ పితృ దినోత్సవం' నిర్వహించుట జరుగుతుంది. మన హిందూ సమాజంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండడంతో అమ్మనాన్నల నేతృత్వంలోనే కుటుంబ ప్రగతి రథం కదులుతుంది. కుటుంబ బండికి రెండు చక్రాలుగా అమ్మానాన్నలు నాయకత్వం వహిస్తారు. పిల్లల బతుకు పయనం ఈ బండిలోనే మ్మొదలవుతుంది.

మన సంప్రదాయంలో అనునిత్యం పితృదినోత్సవమే. పాశ్చాత్య దేశాల్లో మాత్రం యవ్వనం ప్రవేశించగానే రెక్కలొచ్చిన బిడ్డలు గూటి నుంచి నిష్క్రమించి స్వతంత్రంగా జీవించడం ప్రారంభిస్తారు. అలాంటి సంస్కృతిలో తండ్రితో కొన్ని క్షణాలు గడపడానికి పితృ దినోత్సవం అనే వేదిక వారికి ఉపయోగపడుతుంది. నేటి భారతీయ యువత ఆధునిక పోకడల పేరుతో అమ్మనాన్నలను ఆదరించకుండా నిర్లక్ష్యం చేస్తూ అనాథలుగా మార్చడం అమానవీయం, ఆక్షేపణీయం. పితృ దినోత్సవం వేదికగా నాన్నకు కృతజ్ఞతలను తెలపడం, పుష్పగుచ్ఛాలను అందించడం జరుగుతుంది. బాధ్యతల వలలో చిక్కినా, నిబ్బరంగా కనిపిస్తూ, సవాళ్ళను అధిగమిస్తూ, కన్నీళ్లను దిగమింగుతూ, రక్తాన్ని చెమటగా మార్చగల ధన్యజీవి నాన్న.

### అమ్మనాన్న దీవెనలే దైవాశీస్సులు:

నాన్న రుణం తీర్చుకోలేనిది. నాన్న అయిన తరువాతే పురుషుడికి నాన్న హృదయం ఆవిష్కృతం అవుతుంది. వృద్ధాప్యంలో నాన్న సంతోషానికి కారణం పిల్లల ఉన్నతి. వృద్ధాప్యంలో నాన్నకు మనందరం కృతజ్ఞతాపూర్వకంగా ఊతకర్రలం అవుదాం. తన రుణాన్ని తీర్చుకునే అవకాశాల్ని నిరంతరం చేజిక్కించుకుందాం. మన ముందు కదిలే దేవతలుగా అమ్మనాన్నలను ఆరాదిద్దాం. నాన్న సంతోషానికి కారణమవుతూ, దీవెనలు పొందుతూ, సదా కృతజ్ఞుతలు తెలుపుతూ ఉందాం. నాన్నే హీరో, తను లేని జీవితం జీరో. అమ్మనాన్నలు నిర్మించిన హద్దులు లేని ప్రేమ సామ్రాజ్యంలో స్వేచ్ఛగా, బాధ్యతగా ఎగరడం నేర్చుకుందాం, వారి దీవెనలతో శక్తి నింపుకుందాం. తల్లితండ్రులకు పాదాభివందనాలు సమర్పిద్దాం.



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

---

## కాంగ్రెస్ పాలనలో గిరిజన లంబాడీలపై
# పెరిగిన అత్యాచారాలు

### గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మహేందర్‌జాదవ్



**నేరడిగొండ, ప్రజానావ:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాగానే గిరిజన లంబా డీలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయా యని గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మహేందర్ జాదవ్ ఆరోపించారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొన్న అదిలాబాద్ జిల్లా నార్నూర్,మియాపూర్లో రోజూ రోజుకు గిరిజన లంబాడీల అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన లంబాడీలపై జరుగుతున్న అత్యాచారాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి సంఘటనలు పునరవృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై ప్రభు త్వం జవాబుదారీగా వ్యవహరించాలని కోరా రు. లేని పక్షంలో లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పునుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

---

# గోవధ నిషేధ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి



**నేరడిగొండ, ప్రజానావ:** గోవధ నిషేధ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేరడిగొం డ మండల విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందూ వాహిని కార్య కర్తలు శనివారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గోవధ నిషేధ చట్టం అమలులో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేయటం లేదని వాటిని తక్షణమే అమలు చేయాలని, అక్రమ గో రవాణాను అడ్డుకునేందుకు శాస్వత చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోసంరక్షణకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, దీనికోసం ప్రతీ గ్రామంలో జన జాగరణ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ మండల సహ సంయోజక్ లింగాల సంతోష్ గౌడ్, హిందూ వాహిని మండల అధ్యక్షులు సోలంకి సాయి కిరణ్, హిందూ సంస్థల నాయకులు సాబ్లే సంతోష్ సింగ్,మహేందర్, సురేందర్, రవి నాయక్, శేఖర్, ధన్ను, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

---

# స్థానిక ఎన్నికలెప్పుడో..

- ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన
- ఇకపై మండల, జిల్లా పరిషత్తు కూడా వారి చేతుల్లోకే..
- జూలై 4తో ముగుస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం
- ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించకపోవచ్చనే చర్చ
- అక్టోబరులోనూ కష్టమేనంటున్న అధికార పార్టీ వర్గాలు
- పోటీకి సిద్ధమవుతున్న వారికి తప్పని నిరాశ




**ప్రాదేశిక ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. ఇప్పటికే గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం పూర్తయి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. జూలై 4వ తేదీతో మండల, జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీ కాలం కూడా పూర్తి కానుంది.మండల, జిల్లా ప్రాదే శిక ఎన్నికలు నిర్వహించాలంటే ఇప్పటికే ఎన్నికల ప్రక్రి యు మొదలు పెట్టాలి. ఆ సందడి కనిపించకపోవడంతో ఈ ఎన్నికలు కూడా జరగకపోవచ్చన్న చర్చ సాగుతోంది.**

**నేరడుగొండ, ప్రజానావ:** అదిలాబాద్ జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి.గతంలో వాటి పరిధిలోనే ఎన్నికలు జరిగాయి.17 మండలాలకు 17 మంది జెడ్పీటీసీలు,158 మంది ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాలు కొలువు దీరాయి.ఈ పాలకవర్గాలకు జులై 4వ తేదీ నాటికి అయిదేళ్లు పూర్తవుతున్నందున వాటి పదవీ కాలం పూర్తి కానుంది.

### పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు కొలువు

అసెంబ్లీ ఎన్నికల ముందే గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం పూర్తయింది. ఆ ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తారని అంతా భావించారు. అందుకు సంబంధించి ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసి నప్పటికీ..అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే సర్పంచ్ ఎన్నికలకు వెళితే బాగుండదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించింది. అలా చేస్తే తమ పార్టీకి కలిసి వస్తుందనే ఉద్దేశంతో అప్పట్లో గ్రామ పంచాయతీల ఎన్నికలను వాయిదా వేశారన్న చర్చ సాగింది. ఆ ఎన్నికలు వాయిదా పడటంతో పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన పెట్టక తప్పలేదు. ఆ వెంటనే పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. ప్రస్తుతం ఆ ఎన్నికలు కూడా ముగిశాయి. అయిన్నపటికీ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం కూడా బయటకు రావడం లేదు.

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు కూడా అంతేనా..

వచ్చే నెల 4తో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలక మండలి పదవీ కాలం ముగియనుంది. అయితే ఎన్నికలు నిర్వహించాలంటే నెల రోజుల ముందుగా ఆ ప్రక్రియ మొదలుపెట్టాలి. కానీ, పార్లమెంట్ ఎన్నికలు ఇటీవలే ముగిశాయి. కానీ ప్రభుత్వం మాత్రం అటు పంచాయతీ ఎన్నికలు, ఇటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై ఎలాంటి చర్యలు తీసుకున్న ట్లుగా కనిపించడం లేదు. ఇప్పటికే పదవీ కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీల తరహాలోనే జిల్లా, మండల పరిషత్లలో కూడా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండల జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీ కాలాలు ముగిసేందుకు 20 రోజులు మాత్రమే సమయం ఉంది. ఈలోగా ఎన్నికలు నిర్వహించడం మనేది సాధ్యం కాదనే అనిపిస్తోంది.


### అక్టోబరులోనైనా జరిగేనా..

అక్టోబరులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే చర్చ జరుగుతున్నా.. ఆది కుదరకపోవచ్చని అధికార పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో కులగణన చేసి బీసీ రిజర్వేషన్లను తేల్చాల్సి ఉంది. పోయినసారి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గాయని బీసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈసారి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయకుండా ఎన్నికలకు వెళితే బీసీ కులాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వమే కులగణన చేస్తామని తీర్మానం చేసింది. అలాగే ఆగస్టు 15వ తేదీలోపు రూ.2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే హామీ ఇచ్చారు. హామీని అమలు చేయకుండా మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే ఓట్లు అడగడానికి అవకాశం ఉండదని ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలే చెబుతున్నట్లు తెలిసింది. అక్టోబరులోనూ ఎన్నికల నిర్వహణ కుదరకపోవచ్చని అధికార పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి.



# మిస్టర్ బచ్చన్ క్రేజీ అప్‌డేట్

టాలీవుడ్ మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా మూవీ కంప్లీట్ అయినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీశ్ శంకర్ ఒక ప్రమోషనల్ వీడియో విడుదల చేశాడు. ఈ వీడియోలో రవితేజ అభిమాని వచ్చి హరీశ్ శంకర్‌ను నేను రవితేజ డై హార్డ్ ఫ్యాన్ అన్న అంటాడు. ఆ తర్వాత మూవీ నుంచి ఏదైనా అప్‌డేట్ ఇవ్వమని కోరతాడు. దీనికి హరీశ్ శంకర్ మాట్లాడుతూ.. షూటింగ్ అయిపోయింది. ఇక అప్‌డేట్‌లే మిగిలి ఉన్నాయి. గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌లు అవి అందరు ఇచ్చేవే మనం ఈసారి కొత్తగా ప్లాన్ చేద్దాం. ఈసారి ఒక షో రీల్ వదులుదాం. అందులో డైలాగ్స్ ఉండవు అంటూ హరీశ్ శంకర్ తెలిపాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. షాక్, మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు.



## అగ్ర నటులను డైరెక్ట్ చేయడం సాహసమే

### కల్కి చిత్రీకరణపై నాగ్‌అశ్విన్

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. అందులో నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. అగ్ర నటీనటులతో కలిసి పనిచేయడంపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'ఈ చిత్రంలో ఎంతో మంది స్టార్స్ నటించారు. వాళ్లను డైరెక్ట్ చేయడం సామాన్యమైన విషయం కాదు. నేను డైరెక్షన్‌లోకి వచ్చి తక్కువ కాలమే అవుతుంది. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్ వంటి వారు నాలుగు దశాబ్దాలకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. గొప్ప నటులు. వారికి సీన్స్ వివరించడం సిల్లీగా అనిపించింది. ఈ సినిమా కోసం తొలి సన్నివేశాన్ని అమితాబ్‌తో తీశాను. ఆయనకు ఇందులో మంచి యాక్షన్ సీన్స్ ఉన్నాయి. అమితాబ్, కమల్ హాసన్ ఎంత ఎత్తుకు ఎదిగినా నేర్చుకుంటూనే ఉంటారు. అది వాళ్ల గొప్పతనం. ప్రభాస్ , దీపికాలకు ఉన్న స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ఫ్యాన్స్ వాళ్ల నుంచి ఏం కోరుకుంటున్నారో అలానే చూపించాను' 'ఈ చిత్రాన్ని 12 ఏళ్ల పిల్లలు కూడా ఇష్టపడేలా తీశాను. ఇందులోని యాక్షన్ సన్నివేశాలను పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో ఎలాంటి వెహికల్స్ వాడాలి అనే విషయంపై ఎన్నో రోజులు ఆలోచించాను. మనుషులు మాస్క్‌లు పెట్టుకోవడం, ఆక్సిజన్ సిలిండర్లు ఉపయోగించడం వంటివి నిజంగా జరుగుతున్నవే' అని చెప్పారు. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉందా అని ప్రశ్నించగా.. దీనికి సమాధానం చెప్పకుండా మరో ప్రశ్న అడగాలని నవ్వుతూ కోరారు నాగ్ అశ్విన్.

## నటిగా మంచి పేరు తెచ్చుకున్న శ్రియారెడ్డి

ఇప్పుడు అటు ఓటిటి లోనూ, ఇటు వెండితెరపైనే వినిపిస్తున్న పేరు శ్రియ రెడ్డి. తెలుగు, తమిళం, మలయాళం సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న నటి శ్రియ రెడ్డి. ప్రభాస్ నటించిన 'సలార్' సినిమాలో విలన్ గా నటించి అందరినీ మెప్పించిన నటి శ్రియ ఇప్పుడు అటు వెబ్ సిరీస్ లతో, ఇటు సినిమాలతో చాలా బిజీగా వున్న నటీమణుల్లో ఒకరు. ఆమధ్య అమెజాన్ ప్రైమ్ లో వచ్చిన 'సుజల్: ది ఓ÷-టంగ÷క్స్' అనే వెబ్ సిరీస్ లో పోలీసాఫీసర్ గా నటించి మంచి ప్రసంశలు పొందిన నటి. ఆ వెబ్ సిరీస్ లో ఒక ప్రధాన పాత్ర అయిన పోలీసు ఆఫీసరు రెజినా థామస్‌గా నటించి మెప్పించింది. ఫ్యాక్టరీ కాలిపోవడంతో మొదలైన ఆ వెబ్ సిరీస్ లోతుకు వెళ్లేకొద్దీ ఎన్నో సంచలన విషయాలు వెలుగులోకి వస్తుంటాయి. ప్రేక్షకులు ఊహించినట్టే ఉంటుంది అనుకున్న సమయానికి, ఊహకందని విధంగా ట్విస్టులు వస్తూ ఉంటాయి, సస్పెన్సు కొనసాగుతూ ఉంటుంది. మొదటి ఎపిసోడ్ నుండి చివరి వరకూ ఆ ఆసక్తికరమైన అంశం అలా కొనసాగుతూనే ఉంటుంది. అన్ని ఎపిసోడ్స్ లో కూడా శ్రియ తనదైన నటనతో మెప్పించి, ఆ పాత్రలో లీనమైపోయింది. ఒక పక్క పోలీసాఫీసరుగా తన బాధ్యతలు నెరవేరుస్తూనే, అందులోవుండే సాధకబాధకాలు, అలాగే ఇంకో పక్క ఒక టీనేజర్ అబ్బాయికి తల్లిగా శ్రియ చేసిన నటన అబ్బురపరిచింది. చివరి వరకు అలానే కంటిన్యూ చేసి ఆ వెబ్ సిరీస్ విజయంలో శ్రియ ముఖ్య భూమిక పోషించింది. ఈమధ్యనే విడుదలైన ఇంకో వెబ్ సిరీస్ 'తలైమై సేయలగం'. ఇది పొలిటికల్ థ్రిల్లర్ గా వచ్చింది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజి' లో కూడా శ్రియ ఒక ముఖ్యపాత్ర పోషిస్తోంది.



## చందమామ కథకు ప్రాణం పోసిన యక్షిణి



పురాణాల్లో మాత్రమే కనిపించే 'యక్షిణి' పాత్రను వేబ్‌సీరిస్‌గా రూపొందించారు. మాయ (వేదిక) ఒక యక్షిణి. శాపం కారణంగా భూమిపై ఉండాల్సి వస్తుంది. తమో రజో గుణంతో వందమంది పురుషులను అనుభవించి, వారిని హతమార్చిన తర్వాతే ఆమెకు శాపవిమోచనం కలుగుతుంది. 99 మందిని అలాగే హత్య చేస్తుంది. అయితే, 100వ వ్యక్తి మాత్రం నిష్ట కలిగిన బ్రహ్మచారి అయి ఉండాలన్నది షరతు. అలాంటి వ్యక్తి కోసం వెతుకుతున్న తరుణంలో కృష్ణ (రాహుల్ విజయ్) పరిచ యం అవుతాడు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మేనేజర్‌గా పనిచేస్తూ ఉంటాడు. మరోవైపు క్షుద్ర, తాంత్రిక విద్యలతో యక్షిణిని వశం చేసుకోవాలని ఎదురు చూస్తుంటాడు మహాకా ల్ (అజయ్). మరి యక్షిణితో పరిచయం అయిన తర్వాత కృష్ణ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ఈ క్రమంలో అతడికి ఎదురైన పరిస్థితులు ఏంటి? మహాకాల్ ఎందుకు యక్షిణిని వశం చేసుకోవాలని చూస్తున్నాడు? ఇవన్నీ తెలియాలంటే సిరీస్ చూడాల్సిందే! పురాణాల్లో పాత్రల ఇతివృత్తంగా సినిమాలను తెరకెక్కించడం తెలుగు తెరకు కొత్తేమీ కాదు. మారిన పరిస్థితులకు వాటిని అన్వయించుకుంటూ రూపొందిస్తే ప్రేక్షకు లు ఆదరిస్తారనేందుకు 'బింబిసార'లాంటి అనేక ఉదాహరణలు ఉన్నాయి. అయితే, కథ చెప్పే విషయంలో ఎంత కన్విన్సింగ్‌గా చెప్పామన్న దానిని బట్టే విజయం ఆధారపడి ఉంటుంది. 'యక్షిణి' అనే చందమామ కథను ఆసక్తికరంగా తీర్చిదిద్దడంలో దర్శకుడు తేజ మర్ని మంచి ప్రయత్నం చేశారు. బ్రహ్మచర్యం నిష్టగా పాటించే వ్యక్తిని అనుభవించి చంపడం ద్వారా తన శాపాన్ని విమోచన చేసుకోవాలనుకునే యక్షిణి మాయ.. భూమ్మీద ఉన్న యక్షిణిని ఎలాగైనా వశం చేసుకోవాలనుకునే మహాకాల్.. తన కలల రాకుమారితో జీవితాన్ని గడపాలనుకునే సగటు కుర్రాడు కృష్ణ.. ఇలా మూడు పాత్రలను కనెక్ట్ చేస్తూ సిరీస్‌ను నడిపాడు. ప్రతీ ఎపిసోడ్ ముందు అలకాపురి దాని చరిత్ర, యక్షిణులు ఎవరు వారి గతం ఏంటి? నాగలోకానికి, యక్షలోకానికి మధ్య ఉన్న వైరం. యక్షిణి భూమ్మీదకు రావడానికి గల నేపథ్యాన్ని వివరిస్తూ సిరీస్‌ను తీర్చిదిద్దారు. యక్షిణి పాత్ర, ఆమె శాపాన్ని పరిచయం చేస్తూ సన్నివేశాలను మొదలుపెట్టిన దర్శకుడు నేరుగా మూడు ప్లాట్‌లను సమాంత రంగా చూపిస్తూ వెళ్లాడు. యక్షిణి అందం చూసి ఆమెతో ప్రేమ లో పడిన కృష్ణ చావకుండా ఎలా బయటపడతాడా? అన్న ఉత్కంఠతో సన్నివేశాలను తీర్చిదిద్దిన విధానం బాగుంది. యక్షిణి ని వశం చేసుకోవడానికి మహాకాల్ వేసే ప్లాన్‌లను కూడా ఆసక్తికరంగా చూపించారు. మూడో ఎపిసోడ్‌లో జ్వాలాముఖి( మంచు లక్ష్మి) పాత్రతో ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు దర్శకుడు. థ్రిల్లింగ్‌గా సాగే సిరీస్‌లో మధ్యలో కృష్ణ కుటుంబం చేసే హంగామా సాగదీత వ్యవహారంలా అనిపిస్తుంది. ఒక సీరియస్ మోడ్‌లో సాగుతున్న సిరీస్ స్పీడ్ బ్రేకర్ వేసినట్లు అనిపిస్తుంది. ఒక్కో ఎపిసోడ్ సాగుతున్న కొద్దీ పాత్రలు వాటి నేపథ్యాలు మరింత బలంగా చూపించాల్సింది పోయి, సన్నివేశాలు, పాత్ర లు పలుచబడిపోయాయి. కథ ముందుకు సాగుతున్న కొద్దీ పాత్రల మధ్య సంఘర్షణ తగ్గిపోతూ వచ్చింది. ముఖ్యంగా చివరి రెండు ఎపిసోడ్స్‌లో అనవసరంగా కామెడీని ఇరికించా రు. ప్రధాన పాత్రలకు ఎమోషన్స్ జొప్పించి ప్రేక్షకులకు కనెక్ట్ చేయాలని చూసినా అవి కూడా అంతగా రక్తి కట్టలేదు. చివరి ఎపిసోడ్ 'విరూపాక్ష', 'అంజి' సినిమాలు గుర్తుకు వస్తాయి. దర్శకుడు తేజ మర్ని చందమామ కథను ఎంచుకుని, నేటి తరానికి అనుగుణంగా తీర్చిదిద్దిన విధానం కొంత వరకూ బాగుంది.



# బడ్జెట్ పద్దులపైనే అందరి దృష్టి

- సంకీర్ణంలో కేటాయింపులపై సర్వత్రా చర్చ
- నిర్మలమ్మ ఏకపక్ష నిర్ణయాలకు కాలం చెల్లినట్లే

**న్యూఢిల్లీ, జూన్ 15 :** వరుసగా మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కార్, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించింది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కాకుండా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ కసరత్తులో భాగంగా నార్త్‌బ్లాక్‌లోని ఆర్థిక శాఖ కార్యాలయంలో సందర్శకుల ప్రవేశంపై ఆంక్షలు ప్రారంభమయ్యాయి. సాధారణంగా ప్రతి ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 'ఓటాన్ అకౌంట్' బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి వచ్చింది. ఇది ఎన్నికలు ముగిసి, కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వానికే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అధికారం ఉంటుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ గెలుపొంది సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2014, 2019 మాదిరిగా బీజేపీకి సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాలేదు. గత రెండు పర్యాయాలు తాము కోరుకున్న రీతిలో బడ్జెట్‌ప్రవేశపెడుతూ వచ్చిన మోదీ సర్కారు, త్వరలో ప్రవేశపెట్టనున్న పూర్తిస్థాయి బడ్జెట్‌పై గుత్తాధిపత్యం కొనసాగిస్తుందా లేక మిత్రపక్షాల డిమాండ్లకు చోటిస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వంలోనూ కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్‌ను కొనసాగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికశాఖ మంత్రిగా ఆమె ఇప్పటికే 6 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ రూపకల్పన సందర్భంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించడం, వారి ఆకాంక్షలను తెలుసుకుని తదనుగుణంగా బడ్జెట్ తయారుచేయడం ఆనవాయితీ. ఆ ప్రకారం రైతు సంఘాల నుంచి వ్యాపారవర్గాల వరకు అందరినీ కలుస్తుంటారు. ప్రస్తుతం ఆ పక్రియ మళ్లీ మొదలైంది. అయితే బడ్జెట్‌పై కోటి ఆశలతో ఎదురుచూసేది మాత్రం వేతన జీవులే. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి సంపాదించిన సొమ్ములో ఆదాయపు పన్ను రూపేణా కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి వసూలు చేయడంతో పాటు పరోక్షంగా అనేక రూపాల్లో పన్నుల దాడికి గురవుతుంటారు. వందలు, వేల కోట్లు ఆర్జించే వ్యాపార, పారిశ్రామిక వర్గాల్లో చాలా వరకు తప్పుడు లెక్కలు చూపించి పన్ను ఎగవేస్తుంటారు. ఈ పరిస్థితుల్లో సామాన్య వేతన జీవులు ప్రభుత్వం తమపై మోపుతున్న పన్ను భారాన్ని తగ్గిస్తుందా అని ఆశగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌పై వేతన జీవులకు సదభిప్రాయం లేదు. ఈసారైనా తమపై కరుణచూపి పన్ను శ్లాబుల్లో మార్పుల రూపంలోనో.. లేక పన్ను మినహాయింపుల రూపంలోనో ఊరట కల్గిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదే మాదిరిగా వ్యవసాయ, వ్యాపార, తయారీ రంగాలవారు కూడా ఈ బ్జడెట్ ద్వారా తమకు లభించే ప్రోత్సాహకాలు, పన్ను రాయితీల గురించి ఎదురుచూస్తుంటారు. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం వద్ద దండిగా నిధులుండాలి. ప్రభుత్వ గడించే ఆదాయంలో పన్నులు, సుంకాల రూపంలోనే ఎక్కువగా ఉంటుంది. పన్ను రేట్లు తగ్గిస్తే ఆదాయం తగ్గుతుంది. ఆదాయం తగ్గితే అభివృద్ధి తగ్గుతుంది. కాబట్టి ఇదొక అంతులేని కథలా కొనసాగుతుంది. మరోవైపు లోక్‌సభతో పాటు రాజ్యసభ 264వ సెషన్ జూన్ 27 నుంచి ప్రారంభమవుతుంది. అంటే లోక్‌సభ తొలి రెండు రోజులు సభ్యుల ప్రమాణ స్వీకారం, మూడో రోజు స్పీకర్ ఎన్నిక పూర్తిచేసిన తర్వాత రాజ్యసభ మొదలవుతుంది. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి. ప్రతియేటా బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగించారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే రాష్ట్రపతి ప్రసంగం ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రసంగం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏం చేయదల్చుకుందో చెప్పే ప్రయత్నం చేస్తుంది.

# స్పీకర్ పదవిపై అంతా గుంభనం

- పార్లమెంట్ సమావేశాల ముందే స్పష్టత
- విపక్షాలకు ఇచ్చేందుకు సిద్ధంగా లేని బీజేపీ



**న్యూఢిల్లీ, జూన్ 15:** దేశ ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోదీ మొత్తం 72 మంది మంత్రులతో కలసి ప్రమాణ-స్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. త్వరలోనే పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న వేళ లోక్‌సభ స్పీకర్ ఎవరన్న చర్చ వస్తోంది. మంత్రివర్గ కూర్పు సమయంలో బిజెపి మహిళా ఎంపి పురందేశ్వరి పేరు చర్చకు వచ్చింది. కానీ ఎలాంటి చర్చా జరగడం లేదు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సర్వత్రా వినిపిస్తున్న ఆసక్తికరమైన ప్రశ్న లోక్‌సభ స్పీకర్ ఎవరన్నదే. మోదీ ప్రభుత్వ ఏర్పాటులో కింగ్ మేకర్‌లుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ ఇద్దరూ లోక్‌సభ స్పీకర్ పదవిని ఆశిస్తున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడు తున్నాయి. అయితే అత్యంత కీలకమైన ఈ పదవిని ఇతరులకు ఇచ్చేందుకు బీజేపీ ముందుకు రాకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఎన్‌డిఎ హయాంలో వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో జిఎంసి బాలయోగి స్పీకర్‌గా ఉన్నారు. అయితే అప్పటికీ ఇప్పటికీ రాజకీయాలు మారాయి. ఇప్పుడు ఇతర పార్టీలకు స్పీకర్ పదవి ఇస్తే బిజెపి పట్టు కోల్పోతుందన్న వాదన ఉంది. భారత రాజ్యాంగం ప్రకారం లోక్‌సభ తొలి సమావేశానికి ముందు స్పీకర్ పదవి ఖాళీగా ఉంటుంది. అయితే భారత రాష్ట్రపతి ప్రొటెం-స్పీకర్‌ను నియమిస్తారు. కొత్త ఎంపీల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం సభలో సాధారణ మెజారిటీతో లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. స్పీకర్ ఎన్నికకు ప్రత్యేక నిబంధనలు ఏవీ లేకపోయినా.. రాజ్యాంగం, పార్లమెంటరీ రూల్స్‌ను దృష్టిలో ఉంచుకొని స్పీకర్ ఎన్నికను నిర్వహించాలి. గత రెండు లోక్‌సభల్లో బీజేపీకి స్పష్టమైన అధికారం ఉండడంతో తొలిసారి సుమిత్రా మహాజన్, ఈతరవాత ఓం బిర్లా సాధారణ మెజారిటీతో ఎన్నికయ్యారు. ఇప్పుడు ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ ఇద్దరూ రాజకీయ అనుభవజ్ఞులు. సంకీర్ణ సర్కారు నిర్వహణలో దిట్టలు. రాజకీయ సంక్షోభాల సమయంలో స్పీకర్ పదవి ఎంతటి కీలకమైనదో బాగా అవగాహన ఉన్న నేతలు. సంకీర్ణ ప్రభుత్వాల్లో స్పీకర్ పదవి కీలకమైనదిగా రాజకీయ విశ్లేషకులు చెబుతుంటాయి. ఈ విషయాన్ని గ్రహించే ఇద్దరూ లోక్‌సభ పదవిని కోరుతున్నారు. స్పీకర్ విలువపై బాగా అవగాహన కల్పించేలా గత రెండేళ్లుగా పలు రాష్ట్రాల్లో పాలక పక్షంలో తిరుగుబాట్లు వచ్చిన విషయం తెలిసిందే. అంతర్గత తిరుగుబాట్లు పార్టీల్లో చీలికలకు దారితీసిన పరిస్థితులు.. ప్రభుత్వాలు కుప్పకూలిన విషయాలు విదితమే. ఇటువంటి సందర్భాలలో స్పీకర్ పదవి చాలా కీలకంగా మారుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చట్టం కింద సభ్యులపై అనర్హత వేటు వేసే శక్తిమంతమైన హక్కు సభాపతికి ఉంటుంది. ఈ మేరకు స్పీకర్‌కు సంపూర్ణ అధికారం ఉంటుంది. మరోవైపు తన పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ ప్రయత్నిచ్చిందంటూ గతంలో నితీశ్‌కుమార్ ఒకసారి ఆరోపించారు. అటువంటి పరిస్థితుల్లో స్పీకర్ పదవి చక్కటి అస్త్రమని భావిస్తుంటారు. ఈ కారణంగానే కింగ్‌మేకర్‌లుగా టీడీపీ, జేడీయూ పార్టీలు అత్యంత వ్యూహాత్మకంగా లోక్‌సభాపతి స్థానాన్ని ఆశిస్తుండవచ్చునని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవస్థలో లోక్‌సభ స్పీకర్ పదవి చాలా కీలకమైనది. సభను నడిపే వ్యక్తిగా స్పీకర్ పార్టీలకతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలి. ఒక నిర్దిష్ట పార్టీకి చెందిన వ్యక్తే అయినప్పటికీ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత మాత్రం అన్ని పార్టీలను సమానంగా చూడాలి. సభలో అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. నాలుగో లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ దిగ్గజం నీలం సంజీవ రెడ్డి పారదర్శకంగా నడుచుకునేందుకుగానూ ఏకంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఎవరూ ఈ విధంగా తమ పార్టీలకు రాజీనామా చేయలేదు. అయితే పీఏ సంగ్మా, సోమనాథ్ ఛటర్జీ, మీరా కుమార్ వంటి ఇతర మాజీ స్పీకర్లు అధికారికంగా పార్టీకి రాజీనామా చేయకపోయిన ప్పటికీ తాము సభకు సంబంధించినవారమని, పార్టీకి చెందిన వ్యక్తులం కాదని తెగేసి చెప్పారు. కాగా 2008లో లోక్‌సభ స్పీకర్ విషయంలో ఆసక్తికరమైన పరిణామాం జరిగింది. యూపీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా పార్టీ సూచనలను పట్టించుకోలేదనే కారణం గా నాటి స్పీకర్ సోమనాథ్ ఛటర్జీని సీపీఎం పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ క్రమంలో స్పీకర్ పదవి అవకాశం వచ్చినప్పుడు బలంగా ఉంటుంది. అందుకే సంకీర్ణ సమ యాల్లో ఇది చాలా ముఖ్యం. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యా క కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమ వుతుంది. ఈ ప్రత్యేక సమావేశాలు జూన్ 24న ప్రారంభమై జులై 3న ముగుస్తున్నాయి. తొలి రెండు రోజులు కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారంతోనే సరిపోతుంది. మొత్తం 543 మంది సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభలో సీనియర్ సభ్యుడిని రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారు. 18వ లోక్‌సభకు ఎన్నికైన సభ్య ల్లో మధ్యప్రదేశ్‌లోని తికంగఢ్ స్థానం నుంచి బీజేపీ తరపున గెలుపొందిన వీరేంద్ర కుమార్, కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీ కొడిక్కున్నిల్ సునీల్ సీనియర్ సభ్యులుగా ఉన్నారు. ఇద్దరూ 8 పర్యాయాలు లోక్‌సభకు గెలుపొందా రు. అయితే వీరిలో వీరేంద్ర కుమార్‌ను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నందున కాంగ్రెస్ సభ్యుణ్ణి ప్రొటెం స్పీకర్‌గా తీసుకుంటారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నికల జరగనుంది. ఈ పదవి కోసం రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి పేరు రేసులో వినిపిస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో ఆమెకు చోటు కల్పించలేదు కాబట్టి 'నారీశక్తి' నినాదంలో భాగంగా ఆమెకు స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశం ఉందన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే అనూహ్య నిర్ణయాలు తీసుకునే మోదీ-షా ద్వయం ఈసారి స్పీకర్‌గా ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నట్లే

**కాలు ముందుకు పెట్టలేని దుస్థితి**



**హైదరాబాద్, ప్రజానావ:** కేసీఆర్ నైతికంగా బలహీనపడిపోయారు. కూతరు కవిత లిక్కర్ స్కామ్, ధరణి వ్యవహారం, ఫోన్‌ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ ఒపపందాల విచారణ వంటివి ఇప్పుడు మెడకు చుట్టుకుంటున్నాయి. రాష్ట్రంలో ఆయన బలమైన నాయకుడే అయినా, ఆ బలం జాతీయ స్థాయిలో నాయకుడిగా ఎదగడానికి ఉపయోగపడలేదు. నీతీశ్ కుమార్, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ లాంటి వారు ఉత్తరాదికి చెందిన వారు కావడంతో వారికి వచ్చిన గుర్తింపు కెసిఆర్÷-కు రావడం లేదు. కెసిఆర్ స్వయంకృతం కూడా ఇందుకు కారణం. అవినీతి వ్యవహారాలను నడిపిన కారణంగా ఓటమి చెందడంతో ఇప్పుడు ఆయనపై ఉన్న భ్రమలు తొలగిపోయాయి. కేసులు చుట్టుముడుతున్నాయి. ఇవన్నీ తూచ్ అని తీసి పారేయడానికి లేదు. నైతిక పతనమే ఇందుకు కారణం. తెలంగాణలో తానేం చేసినా చెల్లుబాట వుతుందని నమ్మడం వల్లనే ఆయన ఎప్పటికప్పుడు నాలుక మడతేసారు. ప్రాంతీయ పార్టీల నాయకులు ఒకప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పాకులాడేవారు. ఇప్పుడు స్వప్రయోజనాల కోసం దేబిరించే పరిస్థితికి చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముందు మోకరిల్లితే చాలు స్వరాష్ట్రాలలో ఎన్ని తప్పులైనా చేయవచ్చు, ఎంత నిరంకుశంగానైనా పాలించవచ్చు అన్న ధోరణి ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రబలుతోంది. కేసీఆర్ ఇందుకు మినహాయింపు అని నిన్నటివరకు అమాయకంగా నమ్మినవాళ్లు ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారు. ఉద్యమ పార్టీలు నైతికంగా పతనం కావడం కొత్త కాదు. బిహార్ నుంచి ఝార్ఖండ్ రాష్ట్రం విడివడటానికి కారణమైన ఝార్ఖండ్ ముక్తి మోర్చా గురించి తెలిసిందే. ఇప్పుడు బీఆర్ఎస్ వంతు వచ్చింది. ఇక మీదట జాతీయ రాజకీయాలలో అది చేద్దాం, ఇది చేద్దాం అని కేసీఆర్ అన్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవచ్చు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ప్రతిపక్షాల ఐక్యత అని పర్యటించిన కేసీఆర్, ఇకపై కాలు బయట పెట్టకపోవచ్చు. ఎవరెవరినో రప్పించుకుని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ప్రకటనలు చేసినా అదంతా ఉత్తిదే అని ఎన్నికల్లో ప్రజలు తీర్పును ఇచ్చారు. మొత్తంమీద కేసీఆర్ రాజకీయాల్లో రాటుదేలడం కాదుకదా, తట్టుడు రాయికే పడిపోయాడు.

## జగన్ లోటస్‌పాండ్ ఇంటిముందు ఆక్రమణలు

- రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు కూల్చివేత

**హైదరాబాద్, ప్రజానావ:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రేవంత్ సర్కార్ ఊహించని ఝలక్ ఇచ్చింది. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో జగన్ ఇంటి ముందు ఉన్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కొరడా ఝులిపించింది. జగన్ ఇంటిముందు ఉన్న అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా అధికారులు కూల్చివే స్తున్నారు. గతంలో జగన్ భద్రత కోసం రోడ్డును ఆక్రమించి మరీ గదులను సిబ్బంది నిర్మించడం జరిగింది. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తున్నారు. నివాసం ముందున్న అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. లోటస్ పాండ్ వద్ద అక్రమంగా నిర్మించిన పోలీస్ సెక్యూరిటీ షెడ్లను జీహెచ్ఎంసీ తొలగించింది. రహదారికి అడ్డుగా ఉన్నాయన్న ఫిర్యాదుతో జీహెచ్ఎంసీ అధికారులు మూడు షెడ్లను కూల్చేశారు. అక్రమ నిర్మాణాలు తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి జీహెచ్ఎంసీ, పోలీసులు నిన్ననే ఆదేశాలు జారీ చేశారు. రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలతో రాకపోకలకు ఇబ్బంది మారిందని ఫిర్యాదు అందడంతో ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ అధికారులకు సామాన్య ప్రజలు, వాహనదారులు ఫిర్యాదులు చేశారు. ఈ వరుస ఫిర్యాదులో రంగంలోకి దిగిన అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు.

# రాష్ట్రంలో 'తగ్గిన ప్రసూతి మరణాలు

- 2023-24లో 260 నమోదు
- 2022-23లో 340 మరణాలు
- వైద్యారోగ్యశాఖ తాజా నివేదిక



**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో గత ఏడాది ప్రసూతి మరణాలు తగ్గినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. 2022-23లో 340 మరణాలు నమోదు కాగా, 2023-24లో 260కి తగ్గినట్టు తాజా నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం దేశంలోనే అతి తక్కువ ప్రసూతి మరణాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో తెలం గాణ మూడో స్థానంలో ఉన్నది. ప్రసూతి మరణా లపై నివేదికను విశ్లేషించగా ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. రాష్ట్రంలో అత్యధిక ప్రసూతి మరణాలు ఉన్న జిల్లాల్లో సంగారెడ్డి మొదటి స్థానంలో ఉన్నది. ఆ జిల్లాలో 27 మరణాలు నమోదయ్యాయి. తర్వాతి స్థానాల్లో హైదరాబాద్, నిజామాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ ఉన్నాయి .2022-23తో పోల్చితే గత ఏడాది మొత్తంగా మరణాలు తగ్గినా నిజామాబాద్, నారాయణపేట, మంచిర్యాల, సంగారెడ్డి, జోగులాంబ గద్వాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో పెరగటం ఆందోళన కలిగిస్తున్న ది. మిగతా 27 జిల్లాల్లో తగ్గుదల నమోదైనట్టు నివేదిక తెలిపింది. అత్యధిక శాతం ప్రసవించిన వారంలోపే జరుగుతున్నట్టు గుర్తించారు. మొత్తం మరణాల్లో 50 శాతం వారంలోపే జరిగినట్టు తేలింది. ప్రసవ సమయంలో 10 శాతం మాత్రమే మరణాలు నమోదవుతున్నాయి. చనిపోయినవారిలో 71 శాతం మందికి సిజేరియన్ కాగా, 29 శాతం మంది నార్మల్ డెలివరీ అయినట్టు వెల్లడైంది. మరణించినవారిలో 21-25 ఏండ్ల వయస్కులే 40 శాతం మంది ఉన్నారు. 26-30 ఏండ్ల మధ్యవయస్కులు ఉండగా, తర్వాత స్థానంలో 18 నుంచి 20 ఏండ్లలోపు వారు ఉన్నారు. మరణాలకు దారితీస్తున్న కారణాల్లో గుండె సంబంధ సమస్యలు, రక్తపోటు, ఊబకాయం, రక్తస్రావం, అబార్షన్ వంటివి ఎక్కువగా ఉన్నట్టు తేలింది.



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

**ఒక భద్రతా సిబ్బంది, 8 మంది నక్సల్స్ హతం**

**రాయపూర్, జూన్ 15 :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో మరోమారు ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక భద్రతా సిబ్బంది మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపుర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు అందాల్సి ఉన్నది.

## తెలుగు ఐఏఎస్ కృష్ణతేజకు జాతీయ పురస్కారం

**అమరావతి, ప్రజానావ:** తెలుగు ఐఏఎస్ కృష్ణతేజకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు. జాతీయ బాలల రక్షణ కమిషన్ పురస్కారానికి ఆయన ఎంపిక కావడం హర్షణీయమని తెలిపారు. మరిన్ని సేవలందిస్తూ ఉద్యోగులు, యువతకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తు న్నట్లు చెప్పారు. ప్రస్తుతం కృష్ణతేజ త్రిస్సూర్ కలెక్టర్‌గా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ఆయన ఉత్తమ విధానాలు అనుసరించారని గుర్తుచేశారు. కరోనా, కేరళ వరదల విపత్తుల సమయంలో ఆయన అందించిన సేవలను ప్రజలు మరచిపోలేదని పవన్ తెలిపారు. తెలుగుతేజం, ఐఏఎస్ అధికారి ఎం.వి.ఆర్.కృష్ణతేజకు జాతీయ పురస్కారం లభించింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన ఆయన కేరళ రాష్ట్రం త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నారు. బాలల హక్కుల రక్షణలో దేశంలోనే త్రిసూర్ జిల్లాను అగ్రగామిగా నిలపడంతో జాతీయ బాలల హక్కుల కమిషన్ పురస్కారానికి ఎంపికయ్యారు. 27న దిల్లీలో ఈ అవార్డును అందుకోనున్నా రు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అయిన కృష్ణతేజ 2023 మార్చిలో కేరళ రాష్ట్రం త్రిసూర్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన 609 మంది విద్యార్థులను గుర్తించి దాతల సహకారంతో వారు ఉన్నత చదువులు చదివేలా చూశారు. అలాగే కరోనా సమయంలో భర్తలను పోగొట్టుకున్న 35 మంది వితంతువులకు ఇళ్లు నిర్మింపజేశారు. మరో 150 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు.

## బీహార్ ప్రయోజనాలు తాకట్టు

**నితీశ్‌పై ప్రశాంత్ కిశోర్ విమర్శలు**

**పట్నా, జూన్ 15 :** బీహార్ ప్రయోజనాలను బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ పణంగా పెట్టారని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆయనతో కలిసి పనిచేసిన నేను ఎందుకు విమర్శిస్తున్నానని ప్రజలు నన్ను అడుగుతున్నారు. అప్పుడు సీఎం వేరే వ్యక్తి. కాని ఇప్పుడు మనస్సాక్షిని భాజపాకు అమ్మకానికి పెట్టారు. ఒక రాష్ట్రానికి నాయకుడిగా ఉండేవాడు అక్కడి ప్రజలు గర్వపడేలా నడుచుకోవాలి. కానీ నీతీశ్ కుమార్ బిహార్‌కు అవమానాన్ని మిగిల్చారు' అని కిశోర్ ఆరోపించారు. మోదీ అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించిన నీతీశ్ కుమార్ రాష్ట్ర ప్రయోజనాల కోసం తన పలుకుబడిని ఉపయోగించట్లేదని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా మెజారిటీ మార్కును దాటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కౌంటింగ్‌కు ముందు ప్రశాంత్ కిశోర్ జోస్యం చెప్పారు. అయితే, ఆ పార్టీకి మెజారిటీ మార్కు కంటే సీట్లు తగ్గాయి. ఎగ్జిట్ పోల్స్ తప్పని నిరూపిస్తూ ఇండియా కూటమి 234 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. అయితే భాజపా సారథ్యంలోని ఎన్డీయేకు మెజార్టీ రావడంతో ప్రధాని మోదీ తిరిగి బాధ్యతలు చేపట్టారు.

www.prajanaava.in || హైదరాబాద్ ఆదివారం, జూన్ 16, 2024 || ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..




# సౌతాఫ్రికా ఉత్కంఠ విజయం

## నేపాల్ ఆశలు ఆవిరి

**సెయింట్ విన్సెంట్:** టీ20 ప్రపంచకప్ గ్రూప్-డీలో భాగంగా నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఒక పరుగు తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఈ ఓటమితో నేపాల్ సూపర్-8 ఆశలకు తెరపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఓపెనర్ రిజా హెండ్రిక్స్ ఒక్కడే మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన హెండ్రిక్స్ 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 43 పరుగులు సాధించాడు. మిగతా వారిలో ట్రిస్టన్ స్టబ్స్ (27) మెరుగ్గా రాణించాడు. డికాక్ (10), కెప్టెన్ మార్క్రమ్ (15)లు తప్ప మరే బ్యాటర్ కూడా డబుల్ డిజిట్ మార్క్‌ను అందుకోలేక పోయారు. ప్రత్యర్థి టీమ్ బౌలర్లలో కుశాల్ 19 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లను పడగొట్టాడు. దీపేంద్ర సింగ్‌కు మూడు వికెట్లు లభించాయి. తర్వాత స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నేపాల్‌ను కట్టడి చేయడంలో సఫారీ బౌలర్లు విఫలమయ్యారు. ఓపెనర్ ఆసిఫ్ షేక్ రాణించినా ఫలితం లేకుండా పోయింది. కీలక ఇన్నింగ్స్ ఆడిన ఆసిఫ్ 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 42 పరుగులు చేశాడు. మిగిలిన వారిలో అనిల్ షా (27), కుశాల్ భుటెల్ (13) రెండంకెల స్కోరును అందుకున్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో తబ్రేస్ షంసి అద్భుత బౌలింగ్‌ను కనబరిచాడు. అసాధారణ ప్రతిభను కనబరిచిన షంసి 19 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లను పడగొట్టాడు. సఫారీ బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్ లెన్త్‌తో బౌలింగ్ చేయడంతో నేపాల్ లక్ష్యానికి ఒక పరుగు దూరంలో నిలిచి పోయింది. కాగా, గ్రూప్‌డిలో సౌతాఫ్రికా వరుసగా నాలుగో విజయం సాధించింది. ఇప్పటికే సౌతాఫ్రికా సూపర్-8 బెర్త్‌ను దక్కించుకుంది. నేపాల్, శ్రీలంకలు ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించాయి. మిగిలిన స్థానం కోసం బంగ్లాదేశ్, నెదర్లాండ్స్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది.




# బాబర్ ఆజామ్ స్వార్థమే పాకిస్థాన్ కొంపముంచింది

## షాహిద్ అఫ్రిది

**కరాచీ:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్‌పై ఆ దేశ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతని స్వార్థమే పాకిస్థాన్ జట్టును నాశనం చేసిందని మండిపడ్డాడు. బాబర్ ఆజామ్ చెత్త కెప్టెన్సీ కారణంగానే పాకిస్థాన్ టీ20 ప్రపంచకప్ 2024లో దారుణంగా విఫలమైందని, గ్రూప్ దశలోనే ఇంటి దారిపట్టిందని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పసికూన అమెరికా, చిరకాల ప్రత్యర్థి భారత్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ ఓటమిపాలైంది. కెనడాపై విజయం సాధించినా.. అమెరికా వర్సెస్ ఐర్లాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో ఐదు పాయింట్స్ సాధించిన అమెరికా, పాకిస్థాన్‌ను వెనక్కి నెట్టి సూపర్-8కు అర్హత సాధించింది. లీగ్ దశలోనే పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించడంపై ఆ దేశ మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే షాహిద్ అఫ్రిది.. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా బాబర్ ఆజామ్‌పై మండిపడ్డాడు. షాహిన్ షా అఫ్రిది నుంచి బాబర్ ఆజామ్ కెప్టెన్సీ బాధ్యతలను స్వీకరించాల్సింది కాదని అభిప్రాయపడ్డాడు. అతన్నే కెప్టెన్ కొనసాగించాలని చెప్పి మద్దతుగా నిలిచి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని చెప్పాడు. 'పాకిస్థాన్ కెప్టెన్సీ మార్పు విషయంలో బాబర్ ఆజామ్ తప్పు చేశాడు. వన్డే ప్రపంచకప్ వైఫల్యం అనంతరం కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న అతను మళ్లీ సారథ్య బాధ్యతలు స్వీకరించాల్సింది కాదు. షాహిన్ అఫ్రిదినే కెప్టెన్‌గా కొనసాగించాల్సిందని సెలెక్టర్లకు చెప్పాల్సింది. కనీసం టీ20 ప్రపంచకప్ ముగిసే వరకు అయినా షాహిన్ అఫ్రిదిని కెప్టెన్‌గా ఉంచాలని, అతని సారథ్యంలో ఆడుతానని చెప్పి ఉంటే అతనిపై గౌరవం పెరిగేది. ఈ విషయంలో బాబర్ ఆజామ్ ఒక్కడినే తప్పుబట్టాల్సిన పనిలేదు. సెలెక్షన్ కమిటీకి కూడా ఇందులో భాగం ఉంది. సెలెక్షన్ కమిటీలోని కొందరు బాబర్ ఆజమ్‌కు కెప్టెన్సీ చేయడమే రాదని డైరెక్ట్‌గా చెప్పారు. అయినా మళ్లీ అతనికే సారథ్య బాధ్యతలు ఇచ్చారు.'అని షాహిద్ అఫ్రిది చెప్పుకొచ్చాడు. టీ20 ప్రపంచకప్ టోర్నీలో బాబర్ ఆజామ్ సారథ్యంలో పాకిస్థాన్ విఫలమవడం ఇదే తొలిసారి. టీ20 ప్రపంచకప్ 2021లో సెమీస్ చేరిన పాకిస్థాన్.. 2022 టీ20 ప్రపంచకప్‌లో ఫైనల్ చేరింది. కానీ తాజా ఎడిషన్‌లో మాత్రం లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది.

# కెనడాతో భారత్ మ్యాచ్ రద్దు

**ఫ్లోరిడా:** కెనడా-భారత్ జట్ల మధ్య శనివారం జరగాల్సిన గ్రూప్-ఏ మ్యాచ్ వర్షం వల్ల రద్దయ్యింది. ఈ గ్రూప్ నుంచి భారత్‌తో పాటు ఆతిథ్య అమెరికా టీమ్ సూపర్-8కు అర్హత సాధించాయి. మ్యాచ్ ఆరంభానికి ముందు భారీ వర్షం కురిసింది. దీంతో సెంట్రల్ పార్క్ స్టేడియం మొత్తం చిత్తడిగా మారింది. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షంతో స్టేడియం తడిసి ముద్దయ్యింది. మైదానం మొత్తం వర్షం నీరుతో నిండిపోయింది. తర్వాత వర్షం తగ్గు ముఖం పట్టినా ఫలితం లేకుండా పోయింది. ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారడంతో కనీసం టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. ఫ్లోరిడా వేదికగా జరగాల్సిన ఈ మ్యాచ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కానీ వర్షం వీరి ఆశలపై నీళ్లు చల్లింది. భారీ వర్షం వల్ల మైదానం చెరువును తలపించింది. అయిత్ స్టేడియాన్ని మ్యాచ్‌కు సిద్ధం చేసేందుకు గ్రౌండ్ సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పలు సార్లు మైదానాన్ని పరిశీలించిన అంపైర్లు చివరికీ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో భారత్, కెనడా జట్లకు చెరో పాయింట్ లభించింది. కాగా, గ్రూప్-ఏలో భారత్ ఏడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. వరుసగా మూడు మ్యాచుల్లో విజయం సాధించిన టీమిండియా ఇంతకు ముందే సూపర్8కు చేరుకుంది. ఇక భారత్‌కెనడా మ్యాచ్ రద్దు కావడంతో ఐదు పాయింట్లతో ఉన్న అమెరికా ప్లేఆఫ్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కెనడా, పాకిస్థాన్, ఐర్లాండ్ జట్లు లీగ్ దశలోనే ఇంటిదారి పట్టాయి.



### అభిమానులతో క్రికెటర్ల ఫొటోలు

మరోవైపు మ్యాచ్ రద్దయినా భారత క్రికెటర్లు అభిమానులను కనువిందు చేశారు. కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ సారథి విరాట్ కోహ్లితో ఫొటోలు దిగేందుకు అభిమానులు ఎంతో ఆసక్తి చూపించారు. భారత సీనియర్, జూనియర్ క్రికెటర్లతో ఫొటోలు దిగేందుకు క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తి చూపించారు. అభిమానులే కాకుండా కెనడా క్రికెటర్లు సయితం భారత ఆటగాళ్లతో సెల్ఫీలు దిగారు. కోహ్లితో కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. మ్యాచ్ జరగకపోయినా టీమిండియా క్రికెటర్లు మాత్రం స్టేడియంలో సందడి చేసి అభిమానులను అలరించారు.

# కోచ్ పదవికి గంభీర్ అర్హుడే.. కానీ ఓ సమస్య! : కుంబ్లే





ముంబై: టీమిండియా కొత్త కోచ్ పదవి ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ కొనసాగుతానే ఉంది. ఈ పదవికి బీసీసీఐ దరఖాస్తుల కోరినప్పటి నుంచి రోజుకో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ బాధ్యతలు అందుకుంటాడని ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ దానిపై స్పష్టమైన ఆధారాలు లేవు. అయితే ఇటీవల గంభీర్.. కోచ్ పదవికి మించిన మరో అరుదైన గౌరవం ఉండదని పేర్కొనడంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చేసింది. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ బాధ్యతలు అందుకోనున్నట్లు ఫిక్స్ అయ్యారు. అయితే ద్రవిడ్‌కు వారసుడిగా గంభీర్ సరైనోడే అని, కానీ కోచ్ పదవిలో కొన్ని సవాళ్లు ఉంటాయని దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ జట్టు, భారత జట్టు కోచ్ పదవి ఒకటి కాదని అన్నాడు. గంభీర్ కుదురుకోవడానికి సమయం ఇవ్వాలని తెలిపాడు. వర్తమానంతో పాటు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని జట్టును సిద్ధం చేయాలని సూచించాడు. "రాహుల్ ద్రవిడ్ కోచ్ పాత్రను అద్భుతంగా పోషించాడు. వరల్డ్ కప్‌తో అతనికి గొప్ప ముగింపు దక్కాలని ఆశిస్తున్నా. అయితే మనం ఓ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎంతో మంది సీనియర్ ప్లేయర్లు తమ కెరీర్ ముగింపుకు వచ్చారు. ఈ పరివర్తన కాలంలో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో నాణ్యత తగ్గకుండా ఉండటానికి జట్టులో సరైన ఆటగాళ్లు అవసరం. వాళ్లను ఎంపిక చేసి జట్టును అదే జోరులో కొనసాగించాలి. గౌతమ్ గంభీర్ తన బాధ్య తలను చక్కగా నిర్వర్తించగలడు' గంభీర్‌కు ఆ సామర్థ్యం ఉంది. కానీ అతనికి కాస్త సమయాన్ని ఇవ్వాలి. గంభీర్ టీమ్స్‌ను నడిపించిన విధానాన్ని చూశాం. అయితే ఫ్రాంచైజీ క్రికెట్ భారత జట్టు భిన్నమైనది. గంభీర్ కోచ్ పదవి చేపడితే అతడు వర్తమానం గురించే కాకుండా భారత క్రికెట్ భవిష్యత్ గురించి కూడా ఆలోచిస్తాడు. కాగా, భారత జట్టుకు ఆడే అర్హత కలిగి ఉన్న ఆటగాళ్లను ఎంపిక చేయాలి. ఈ విషయంలో ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకోవాలి" అని అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత ద్రవిడ్ కోచ్ బాధ్యతలకు గుడ్‌బై పలకనున్న విషయం తెలిసిందే.

# జాక్‌పాట్ కొట్టిన అమెరికా..

**న్యూయార్క్:** ప్రపంచ పొట్టి ప్రపంచకప్‌లో హోస్ట్ టీమ్ అమెరికా చరిత్రను సృష్టిస్తుంది. సొంతగడ్డపై ఎన్నో విజయాలతో క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన యూఎస్ఏ టీమ్ సూపర్ 8కి చేరి రికార్డు సృష్టించింది. ఫ్లోరిడాలో వర్షం కారణంగా ఐర్లాండ్‌తో తమ ఆట రద్దు కావడంతో మోనాక్ పటేల్ జట్టు రెండో రౌండ్ కు చేరుకుంది. దీనితోపాటు, ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు, అమెరికా 2026 టీ 20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించే ఈ టోర్నీలో అమెరికా పాల్గొననుంది. సీజన్ 9లో, సూపర్ 8కి అర్హత సాధించిన ఎనిమిది జట్లు నేరుగా వచ్చే ప్రపంచ కప్ కు అర్హత సాధిస్తాయి. 20 జట్లు పాల్గొనే ఈ మోగా టోర్నమెంట్‌లో మిగిలిన 12 స్థానాలు ప్రపంచకప్ క్వాలిఫయర్స్ ద్వారా నిర్ణయించబడతాయి. నిజానికి ఈ టోర్నీ మొదలు కాకముందు.. అమెరికా అంటే కేవలం బాస్కెట్‌బాల్, బేస్‌బాల్, రగ్బీ, ఫుట్‌బాల్ లలో ఒలింపిక్ పతకాలను మాత్రమే గుర్తు చేస్తుంది. అయితే ఇప్పుడు క్రికెట్‌కు అమెరికా కూడా కేంద్రంగా మారింది. టీ20 ప్రపంచకప్ టోర్నీలో జట్టు ఆటగాళ్ల ప్రదర్శన, వారి పోరాట పటిమ అందరినీ విస్మయపరిచింది. భారత అండర్-19 జట్టుకు ఆడిన సౌరభ్ నేత్రవల్కర్ ను ముఖ్యంగా అమెరికా విజేతగా పరిగణిస్తారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన సౌరభ్ ఒరాకిల్ లో పనిచేస్తూ బౌలర్‌గా మారాడు. పాకిస్థాన్ పై 8 పరుగులకే రెండు వికెట్లు తీసిన ఈ స్పీడ్ స్టర్ భారత్ పై కూడా తన ప్రతాపం చూపించాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ లోనే విరాట్ కోహ్లీని, ఆ తర్వాత రోహిత్ శర్మను అవుట్ చేసి వరల్డ్ క్లాస్ బౌలర్ అనిపించుకున్నాడు.




Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116